TGTEL 26/A4521

నేటి తరం

తెలుగు దినపత్రిక

అన్ని వాస్తవాలే

ఆదివారం
నవంబర్ 22, 2026

సంపుటి :04
సంచిక : 123

Hyderabad,,karimnagar,khammam,Nalgonda,Nizamabad,
Warangal,Mahabubnagar,Rangareddy,Medak,Adilabad

సంపాదకులు : బొమ్మ అమరేందర్

పేజీలు : 08 వెల-6-

Follow :

www.netitharam.com





ఏటా లక్షల పెళ్లిళ్లు జరుగుతున్నా ఇంకా పెళ్లి కావడం లేదని ఎదరుచూస్తున్న వాళ్లు పెరిగిపోతున్నారు?

- నిష్పత్తి ప్రకారం వుండాల్సిన జనాభా లేకపోవడం ఒక కారణం?
- మగ పిల్లాడు కావాలనుకొనే తల్లిదండ్రుల మనత్వం.
- ఇప్పటికీ పుట్టబోయేది ఆడపిల్ల అని తెలియగానే భయపడుతున్న జనం.
- ఇప్పుడిప్పుడే కొంత జనంలోచైతన్యం వస్తోంది.
- ఆడ పిల్లలున్న తల్లిదండ్రులే అదృష్టవంతులు అనే మాట వినపడుతోంది.
- ఒకప్పుడు ఆడపిల్ల అరిష్టమనుకున్న మూర్ఖపు తల్లిదండ్రులు వుండేవారు.
- మగవారి మైండ్ సెట్ మారుతోంది...ఆడపిల్ల అయినా పరవా లేదు అనుకుంటున్నారు?
- ఇప్పటికీ ఇంకా మూర్ఖపు తల్లిదండ్రులు ఇంకా కొంత మంది వున్నారు?
- ఆడ పిల్లలను పెంచడం కూడా కష్టమని భావిస్తున్న వాళ్లు సమాజంలో వున్నారు?
- అబ్బాయిల సంఖ్య పెరిగి, అమ్మాయిల సంఖ్య పెరగడం కూడా ఇందుకు కారణమైంది.
- ఇప్పుడు అమ్మాయి దొకడమే కష్టమౌతోంది. వాళ్లు కోరే కోరికలకు సంబందాలు కుదడం కష్టమౌతోంది?
- ఒకప్పుడు అబ్బాయి తల్లిదండ్రులు కట్న కానుకలు అడిగే తీరుకు అమ్మాయిల తల్లిదండ్రులు భయపడేవారు?
- ఇప్పుడు అబ్బాయి తల్లిదండ్రులు భయపడుతున్నారు?
- తెలంగాణ పల్లెల్లో వ్యవసాయ భూమి వుండాలి?
- హైదరాబాద్ నగరంలో సొంత ఇల్లు వుండాలి?
- కనీసం 25 నుంచి 50లక్షల ప్యాకేజీ సాఫ్ట్ వేర్ ఉద్యోగం వుండాలి.
- ప్రభుత్వ ఉద్యోమైనా వుండాలి..కోటీశ్వరులై వుండాలి?
- ఒకప్పుడు అబ్బాయి తల్లిదండ్రులది పెత్తనం...ఇప్పుడు అమ్మాయిల తల్లిదండ్రులది అదికారం.

కాలం ఎప్పుడూ ఒకేలా వుండదని అంటుంటే ఏమో అనుకునే వారు. ఇప్పుడున్న సమజాన్ని చూస్తే చాలు అందరికీ అర్థమౌతోంది. ఒకప్పుడు పల్లెల్లో బాల్య వివాహాలు జరుగుతూ వుండేవి. అబ్బాయిలు పదిహేనేళ్లు, అమ్మాయిలకు పదేళ్లు రాకముందే పెళ్లిళ్లు చేసేవారు. అది అనాగరికమని తెలుసుకున్నారు. ఆడ పిల్లలను కూడా చదవించడం మొదలు పెట్టారు. సమజాంలో సమాన హోదా, గౌరవం ఆడవారికి పెరిగింది. క్రమేణా విద్యావంతమైన సమాజం రూపు దిద్దుకోవడం మొదలైంది. ఒక దశలో అమ్మాయిలకు యుక్తవయసులోనే పెళ్లి చేయాలన్న తపన వున్న తల్లిదండ్రులకు అబ్బాయిలు దొరికే వారు కాదు. దొరికినా సంబంధాలు కుదిరేవి కాదు. కట్న కానుకల విషయంలో రాజీ పడే తల్లిదండ్రులు అమ్మాయిల పెళ్లి చేసేవారు. తాహతకు మించి కట్నాలు ఇచ్చిన పెళ్లి చేసి అత్తవారింటికి పంపించేవారు. అబ్బాయిల తల్లిదండ్రులు అడిగింది కాదనకుండా అప్పుల పాలైనా అమ్మాయి సుఖంగా వుండాలని అన్నీ సమకూర్చేవారు. అబ్బాయిల తల్లిదండ్రులు అడిగే గొంతెత్మ కోరికలు తీర్చేవారు. ఆ తరం వెళ్లిపోయింది. మరో తరంలో ప్రేమ పెళ్లిళ్లు పెరుగుతూ వచ్చాయి. సినిమా ప్రభావం యువత మీద ఎక్కువగా వుండేది. ఒక దశలో ప్రేమ పేరుతో వచ్చే సినిమాల మూలంగా ఎంతో మంది ప్రేమ పెళ్లిళ్లు చేసుకున్నారు. కష్టాలు, నష్టాలు ఎదుర్కొన్నారు. సాఫ్ట్ వేర్ రంగం మొదలైన తర్వాత టెక్నికల్ ఎడ్యుకేష్ పెరిగిన తర్వాత ప్రేమ పెళ్లిళ్లు కొంత వరకు తగ్గుతూ వచ్చాయి. విదేశీ మోజులో ఉద్యోగాలకోసం లక్షలాది మంది వెళ్లడం మొదలైంది. అటు బిటెక్‌లు పూర్తి కాగానే ఇటు ఉద్యోగాలు వచ్చేవి. వెంటనే ప్రమోషన్లు, పెళ్లిళ్లు జరుగుతుండేవి. విదేశాల్లో ఉద్యోగం చేసే అబ్బాయిలకు వుండే డిమాండ్ ఆ రోజుల్లో అంతా ఇంతా కాదు. కంప్యూటర్ ఇంజనీర్ అంటే కలెక్టర్ ఉద్యోగం కన్నా ఎక్కువ అనుకున్న రోజులు ఓ దశాబ్దం పాటు సాగాయి. అటు అబ్బాయిలు, ఇటు అమ్మాయిలు పెద్దఎత్తున టెక్నికల్ ఎడ్యుకేషన్ చదవడం, కంప్యూటర్ ఇంజనీర్లు కావడంతో ఆర్థిక సమానత్వం పెరిగిపోయింది. ఆడపిల్లల్లో ఆత్మాభిమానం పెరిగింది. పురుషాదిక్యం తగ్గిపోయింది. ఇద్దరూ సమానమనే భావన సమాజంలో మొదలైంది. కష్టమైనా, సుఖమైనా ఇద్దరూ పంచుకునే దశకు చేరుకున్నారు. భార్యాభర్తల్లో కూడ ఇద్దరూ సమానమనే భావన పెరిగిపోయింది. భర్త పెత్తనం అంతరించడం మొదలైంది. పిల్లల్ని కనాలి అనే ఆలోచన చాల మందిలో తగ్గిపోయింది. ఒకప్పుడు తల్లికావలని ఆడ పిల్లలకు కలలు కనేవారు. తల్లి కాకపోతే గొడ్రాలు అని సమాజం నిందిస్తుందని భయపడేవారు. తమ భర్తలు ఎక్కడ రెండో పెళ్లి చేసకుంటారేమో అని ఆందోళన చెందేవారు.



పూజలు,పునస్కారాలు, ఉపవాసాలు అంటూ గుళ్లూ గోపురాలు తిరిగేవారు. ఉపవాసాలు వుండేవారు. సంతానం కోసం అటు ఆసుపత్రులు, బాబాలు, చెట్ల మందులు అనేకం నమ్మేవారు. పిల్లలు పుడితే అది దేవుని వరం అనుకునేవారు. అయితే అక్కడ కూడా ఆడపిల్ల పుడితే ముఖం చిట్లించుకునే వారు. అలా ఆడపిల్లల తగ్గిపోయింది. ఆడ పిల్లలను కనడమే పాపమనుకునే దశకు సమాజం చేరుకున్నది. ఒకప్పుడు ఇద్దరూ లేక ముగ్గురు అనుకునే వారు. జనాభా పెరుగుదలను కట్టడి చేసేందుకు ప్రభుత్వాలు కుని ఆపరేషన్లు బలవంతంగా చేయించిన సందర్భాలున్నాయి. ఆ తర్వాత ఇద్దరు చాలు ఒక్కరు ముద్దు అనేది దశకు చేరుకున్నది. ఇప్పుడు ఒక్కరు కూడ వద్దు. బతికినంత కాలం బాదర బందిలేని జీవితాలు గడుపుదాం అనే దశకు చేరుకున్నారు. అయితే పల్లెల్లో ఇంకా దుర్భర పరిస్థితులు చేరుకోలేదు. కాని అమ్మాయిల సంఖ్య విపరీతంగా తగ్గిపోయింది. ఒక్కరు చాలు అనుకునే వారుకూడా అబ్బాయి పుడితే చాలు అనుకున్న వాళ్లు వున్నారు. దాంతో ఒకదశలో అమ్మాయిల సంఖ్య బాగా తగ్గిపోయింది. ఇప్పుడు పెళ్లి కాని ప్రసాద్‌లు పెరిగిపోతున్నారు. రాష్ట్రంలో ప్రతి పెళ్లిళ్ల సీజన్‌లో లక్షల సంఖ్యలో పెళ్ళిల్లు జరుగుతున్నాయి. హంగూ ఆర్భాటాలతో పెళ్లిళ్లు చేస్తున్నారు. కట్నకానుకలు కూడా వుంటున్నాయి. కాని ఆడపిల్లల తల్లిదండ్రుల ఆదిపత్యం పెరిగింది. ప్రేమ పెళ్లిల్ల కాలం పూర్తిగా అంతరించిపోయిందనే చెప్పాలి. గత పదేళ్ల కాలంలో తల్లిదండ్రుల చూసిన పెళ్ళిల్లే ఎక్కువగా జరుగుతున్నాయి. కులాంత వివాహాలు కూడా తగ్గిపోయాయి. ఇప్పటికీ కొన్ని కులాల్లో ఇతర కులాల అమ్మాయిలను చేసుకోవడం లేదు. అయితే అమ్మాయిల సంఖ్య తగ్గడంతో ఒకప్పుడు ప్రేమ పెళ్లిళ్లను అంగీకరించని తల్లిదండ్రులు, ఇతర కులాల అమ్మాయిలను చేసుకోవవడానికి ముందుకు వస్తున్నారు. కట్నం లేకున్నా పెళ్లిఖర్చులు అమ్మాయిల మీద భార వేయకుండా పెళ్లి చేసుకుంటున్న వారు వున్నారు. అయినా అమ్మాయిలు దొకడం లేదు. పెళ్లికాని ప్రసాద్‌లకు పెళ్లి యోగం అందడం లేదు. సీజన్లు వస్తున్నాయి. వెళ్లిపోతున్నాయి. కాని పెళ్లికాని ప్రసాద్‌లు అలాగే మిగిలిపోతున్నారు. పెళ్లిళ్లు కాక ఎదురుచూస్తున్నారు???

TGTEL 26/A4521

నేటి తరం

తెలుగు దినపత్రిక

అన్ని వార్తలవారే

ఆదివారం
నవంబర్ 22, 2026

సంపుటి :04
సంచిక : 123

Hyderabad,,karimnagar,khammam,Nalgonda,Nizamabad,
Warangal,Mahabubnagar,Rangareddy,Medak,Adilabad

సంపాదకులు : బొమ్మ అమరేందర్

పేజీలు : 08 వెల-6-

Follow :

www.netitharam.com





కారులో సీక్రెట్ అర..
25 బంగారు బిస్కెట్లు స్వాధీనం

హైదరాబాద్:
కోల్‌కతా నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని డీఆర్ఐ అధికారులు పట్టుకున్నారు. కారు ల్యాంప్ వెనుక ప్రత్యేక అరను ఏర్పాటు చేసుకుని తరలిస్తున్న రూ.3.83 కోట్ల విలువైన పుత్తడిని స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 19న కోల్‌కతా నుంచి హైదరాబాద్‌కు వస్తున్న కారును తనిఖీ చేశారు. కారులోని ఇద్దరిని అదుపులోకి తీసుకుని పరిశీలించగా.. వాహనం వెనుక టెయిల్ ల్యాంప్ భాగంలో ఎవరికీ అనుమానం రాకుండా ప్రత్యేకంగా తయారు చేసిన రహస్య అర కంట పడింది. అందులో టేప్‌తో చుట్టి ఉన్న మూడు ప్యాకెట్లు గుర్తించి బయటకు తీయగా.. 25 బంగారు బిస్కెట్లు లభ్యమయ్యాయి. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి.. రవాణాకు ఉపయోగించిన కారును అధికారులు సీజ్ చేశారు.


3 లో

నిరుద్యోగులకు గుడ్ న్యూస్..
నవంబర్ 25న గచ్చిబౌలిలో మెగా జాబ్ మేళా

హైదరాబాద్:
ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు శుభవార్త. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో నవంబర్ 25న భారీ మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో ఐటీ, నాన్ ఐటీ రంగాలకు చెందిన 50కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొననున్నాయి. అర్హత కలిగిన అభ్యర్థులకు నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించి, ఎంపికైన వారికి అక్కడికక్కడే ఆఫర్ లెటర్లు అందించనున్నారు.

ఏడాది పాటు బంగారం కొనొద్దని పిలుపు.

- నా మాట విని కొనుగోళ్లు తగ్గించారు.
- ప్రజలకు డబ్బు ఆదా అయింది.
- ఇప్పుడు బంగారం ధరలు తగ్గాయి.
- లఖ్‌నవూ సభలో ప్రధాని వ్యాఖ్యలు.

ప్రజల స్పందనపై మోదీ హర్షం.



బంగారం ధరలకు సంబంధించి ప్రధాని నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొన్ని నెలల క్రితం తాను చేసిన విజ్ఞప్తి మేరకు దేశ ప్రజలు బంగారం కొనుగోళ్లను నిలిపివేశారని, ఇప్పుడు ధరలు తగ్గాయని అన్నారు. తన మాట విన్న ప్రజలు డబ్బును ఆదా చేసుకోగలిగారని చెప్పారు. ఒక్క ఏడాది పాటు అవసరం లేకపోతే బంగారం కొనవద్దని గతంలో చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. ఇది పాటించిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని.. ఆ సలహాతో తమ డబ్బు ఆదా అయిందని తనతో చెబుతున్నారని వివరించారు. లఖ్‌నవూలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ప్రధాని మోదీ ఈ విధంగా మాట్లాడారు.

"అవసరం లేకపోతే ఓ ఏడాది పాటు బంగారం కొనకుండా ఉండాలని కొన్ని నెలల క్రితం దేశ ప్రజలకు సూచించా. రోజుకు ఒకపూట భోజనం మానేయాలని గతంలో లాల్ బహదూర్ శాస్త్రి విజ్ఞప్తిని పాటించిన ఈ దేశ ప్రజల స్వభావం ఈనాటికీ అలాగే ఉండటం సంతోషాన్ని కలిగిస్తోంది. నాలాంటి సాధారణ వ్యక్తి చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకొని తక్కువ బంగారం కొనుగోలు చేశారు. ఇప్పుడు వాటి ధరలు తగ్గాయి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అంతర్జాతీయ పరిస్థితులతో బంగారం ధరలు పెరుగుతున్నాయని.. ఏడాది పాటు కొనుగోళ్లను నిలిపివేద్దామని ఈ ఏడాది మేలో ప్రధాని మోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. పండుగలు, శుభకార్యాలైనా దానిపై ఆసక్తి చూపించొద్దని సూచించారు. సికింద్రాబాద్‌లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. బంగారం దిగుమతులు తగ్గితే విదేశీ మారకద్రవ్యం పెరుగుతుందన్నారు. ఇటీవల బంగారం ధరలు భారీగా తగ్గిన నేపథ్యంలో మోదీ వాటిని గుర్తుచేశారు.

రాజగోపాల్‌రెడ్డికి అధిష్ఠానం ఫోన్!

- రాజగోపాల్‌రెడ్డికి ఏఐసీసీ నుంచి ఫోన్.
- ఈ నెల 23న సందీప్‌తో భేటీ కావాలని సూచన.
- నేతల వ్యాఖ్యలను పరిశీలిస్తున్న ఏఐసీసీ.
- క్రమశిక్షణ చర్యలపై అధిష్ఠానమే నిర్ణయం.
- కాంగ్రెస్‌లో ప్రజాస్వామ్యం ఎక్కువైందన్న పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్.


3లో..

తెలంగాణ ఎగుమతుల్లో
68% వృద్ధి!

- మూడేళ్లలో ఎగుమతులు 68% పెరుగుదల.
- ఏరోస్పేస్, ఇంజనీరింగ్ రంగాల్లో జోరు.
- తయారీ రంగానికి ప్రభుత్వ ప్రోత్సాహం.
- జిల్లాలకూ విస్తరిస్తున్న అభివృద్ధి.
- 2034 నాటికి లక్ష కోట్ల డాలర్ల ఎకానమీ లక్ష్యం.
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ.
- తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌తో ముందడుగు.

ఉన్న వ్యాపార అనుకూల వాతావరణం, పారదర్శక పాలనకు ఇది నిదర్శనమని తెలిపారు.
తెలంగాణ నుంచి ఏరోస్పేస్, ఇంజనీరింగ్ రంగాల ఎగుమతులు గణనీయంగా వృద్ధి చెందాయని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.



గత మూడేళ్లలో తెలంగాణ నుంచి జరిగే వస్తువుల ఎగుమతులు 68 శాతం మేర పెరిగాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం వల్లే తయారీ రంగం, ఎగుమతుల్లో ఈ అద్భుత ప్రగతి సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రానికి



కేవలం ఒకే ప్రాంతానికి పరిమితం కాకుండా, మహబూబ్‌నగర్ వంటి జిల్లాల పురోగతితో అభివృద్ధి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరిస్తోందని అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లోని క్యూర్--ప్యూర్--రేర్ విధానంతో రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలు మరింత వేగవంతం కానున్నాయని సీఎం తెలిపారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఎదగడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ఒడిశా టు అచ్చంపేట..
గంజాయి నెట్‌వర్క్ గుట్టురట్టు!


3లో..

- అంతర్రాష్ట్ర గంజాయి ముఠా పట్టివేత.
- ఇద్దరు నిందితులు అరెస్ట్.
- 7.44 కిలోల ఎండు గంజాయి స్వాధీనం.
- గంజాయి విలువ రూ.3.72 లక్షలు.
- బైక్, 3 ఫోన్లు, రూ.21 వేల నగదు సీజ్.
- ఒడిశాలోని మల్కన్‌గిరి నుంచి సరఫరా.
- యువతే లక్ష్యంగా గంజాయి విక్రయాలు.
- గతంలోనూ ప్రధాన నిందితుడిపై కేసులు.

అచ్చంపేటలో భారీ గంజాయి సప్లై నెట్‌వర్క్ గుట్టురట్టు చేశారు పోలీసులు. యువతను టార్గెట్‌గా చేసుకుని గంజాయి విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను పట్టుకున్నారు పోలీసులు. శనివారం ? (నవంబర్ 21) గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.


3లో..

KCR ఫామ్‌హౌస్ భూముల లెక్కలు బయటపెడతాం!

- ఫామ్‌హౌస్ భూముల సర్వే దాదాపు పూర్తి.
- భూముల లెక్కలన్నీ అసెంబ్లీలో వెల్లడిస్తాం.
- సర్వే మొదలవగానే కోర్టుకు వెళ్లిన కేసీఆర్ కుటుంబం.
- కాళేశ్వరం బ్యారేజీల కుంగుబాటుకు సీకెంట్ పైల్సే కారణం.
- డయాఫ్రమ్ వాల్ ఎందుకు నిర్మించలేదో కేసీఆర్ చెప్పాలి.
- కాళేశ్వరంతో వేల కోట్ల ప్రజాధనం వృథా.
- మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం.
- బీజేపీ పని అయిపోయిందంటూ పొంగులేటి విమర్శలు.

హైదరాబాద్:
ఎర్రవల్లిల్లోని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్ హౌస్ భూముల సర్వేపై మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం (నవంబర్ 21) మీడియా ప్రతినిధులతో ఆయన చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై పొంగులేటి మాట్లాడారు. కేసీఆర్ ఫామ్ హౌస్ భూముల సర్వే ప్రక్రియ దాదాపు పూర్తయిందని తెలిపారు. కేసీఆర్ ఫామ్ హౌస్ భూముల లెక్కలన్నీ త్వరలో అసెంబ్లీ వేదికగా బయటపెడతామని కీలక వ్యాఖ్యలు చేశారు. భూముల సర్వే ప్రారంభం కాగానే కేసీఆర్ ఫ్యామిలీ మెంబర్స్ భూమి విషయంలో కోర్టుకెళ్లి ముందస్తు స్టే తెచ్చుకున్నారని తెలిపారు.


3 లో

ఆ మాటలు వింటే నవ్వొస్తుంది!

- ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుంది.
- మోదీ ప్రభుత్వం ఏం చేసిందన్న కాంగ్రెస్ మాటలు నవ్వు తెప్పిస్తున్నాయి.
- ఈశాన్యంలో భారీగా మౌలిక సదుపాయాల అభివృద్ధి.
- రైల్వే, విమానాశ్రయాల కనెక్టివిటీ పెరిగింది.
- ఆర్టికల్ 370 రద్దుతో కశ్మీర్‌లో మార్పులు.
- లోయలో శాంతి నెలకొంది.
- మోదీ నాయకత్వంలో అభివృద్ధి పరుగులు.

సుధీర్‌రెడ్డిపై మహిళా కమిషన్‌కు ఫిర్యాదు!

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేపై కాంగ్రెస్ మహిళా నేతల ఫిర్యాదు.
- సుజాత నాయక్, కంచర్ల కవిత తదితరుల ఫిర్యాదు.
- పింఛన్ల పంపిణీలో అనుచిత ప్రవర్తన ఆరోపణలు.
- మహిళలు, దివ్యాంగులను అడ్డుకున్నారని ఆరోపణ.
- దుర్భాషలాడి తోసేశారని ఫిర్యాదు.


మిగతాది 3లో

హైదరాబాద్:
ఎల్బీనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పై పలువురు.. మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ మహిళా నేతలు సుజాత నాయక్, కంచర్ల కవిత, రజనీరావు తదితరులు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు. చంపాపేటలో పింఛన్ల పంపిణీలో అనుచితంగా ప్రవర్తించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మహిళలు, దివ్యాంగులను పింఛన్లు తీసుకోకుండా అడ్డుకున్నారని, ఎమ్మెల్యే.. ఆయన అనుచరులు మహిళలను దుర్భాషలాడి తోసివేశారని ఆరోపించారు.

హైదరాబాద్‌లో విచ్చలవిడిగా డ్రగ్స్: కిషన్‌రెడ్డి!

- నగరంలో యథేచ్ఛగా డ్రగ్స్ సరఫరా.
- మూతపడ్డ కంపెనీల్లో డ్రగ్స్ తయారీ.
- టెర్రస్‌లపై గంజాయి మొక్కల పెంపకం.
- డ్రగ్స్ మత్తులో యువత భవిష్యత్తు నాశనం.
- 2029 నాటికి డ్రగ్స్ రహిత భారత్ లక్ష్యం.
- డ్రగ్స్‌పై యువత, ఐటీ ఉద్యోగులు పోరాడాలి.
- డ్రగ్స్ కేసులపై శ్వేతపత్రం విడుదల చేయాలి: మహేశ్వర్‌రెడ్డి


3లో..

హైదరాబాద్:
మన దేశానికి అతిపెద్ద ఆస్తి యువతే అని.. అయితే వారు డ్రగ్స్ బారిన పడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. పంజాబ్‌ను డ్రగ్స్ నిర్వీర్యం చేసిందని, హైదరాబాద్‌లో విచ్చలవిడిగా డ్రగ్స్ చలామణి అవుతున్నాయన్నారు. డ్రగ్స్ బారిన పడిన యువత మత్తులో ఏం చేస్తున్నారో వాళ్లకే తెలియడం లేదన్నారు. హైదరాబాద్‌లోని ఐటీ ఉద్యోగులు, యువత, మేధావులు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. శ్రీసత్యసాయి నిగమాగమంలో సిటీ కన్వెన్షన్ ఆన్ డ్రగ్ ఫ్రీ ఇండియా మెగా సదస్సులో ముఖ్య అతిథిగా కిషన్‌రెడ్డి పాల్గొని

ఆ మాటలు నాకు నవ్వు తెప్పిస్తుంటాయి: అమిత్ షా

రెండోపేజీ తరువాయి

భారతదేశ చరిత్రను ఎప్పుడు రాసినా.. 2014-2026 మధ్య కాలంలో ఈశాన్య ప్రాంతాల అభివృద్ధిని సువర్ణాక్షరాలతో లిఖిస్తారని హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఈశాన్య ప్రాంతానికి మోదీ ప్రభుత్వం ఏమి చేసిందని పార్లమెంటులో కాంగ్రెస్ నాయకులు మాట్లాడే మాటలు నవ్వు తెప్పిస్తుంటాయన్నారు. మోదీ ప్రభుత్వ హయాంలో మౌలిక సదుపాయాల కల్పన, విమానాశ్రయాలు, రైల్వే కనెక్టివిటీతో ఈశాన్య ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. 11,200 మెగావాట్ల సామర్థ్యం గల 'సియాంగ్ అప్పర్ మల్టీపర్పస్ ప్రాజెక్ట్' కు సంబంధించి ప్రజల్లో ఉన్న ఆందోళనలను త్వరలో తొలగిస్తామన్నారు. ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లే క్రమంలో.. ఆ ప్రాంత సంస్కృతి, సంప్రదాయాలు, మతపరమైన నమ్మకాలకు ఎటువంటి భంగం కలగకుండా చూసుకుంటామన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

జమ్మూ కశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేసినప్పటి నుంచి అక్కడ గణనీయమైన మార్పులు వచ్చాయని అమిత్ షా పేర్కొన్నారు. 35ఏళ్లకు పైగా అశాంతి, హింసాత్మక పరిస్థితులను చూసిన కశ్మీర్ లోయలో ప్రస్తుతం శాంతి నెలకొన్నదని తెలిపారు. ఇప్పుడు ఏ ఒక్క స్థానిక యువకుడికి ఉగ్రవాదంతో సంబంధం లేదన్నారు. కేవలం ఉగ్రవాదులను ఏరివేయడం ద్వారానే కాకుండా.. కశ్మీర్ యువతలో ఉన్న వివక్ష, పరాయీకరణ భావనలను అంతం చేయడం ద్వారా ఈ మార్పు సాధ్యమయ్యిందన్నారు. 2014 నుంచి ప్రధాని మోదీ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, శాశ్వత

నిరుద్యోగులకు గుడ్ న్యూస్..

నవంబర్ 25న గచ్చిబౌలిలో మెగా జాబ్ మేళా

రెండోపేజీ తరువాయి

గచ్చిబౌలి టెలికాం నగర్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ ఎదురుగా ఉన్న ఆరా కన్వెన్షన్ లాన్ గార్డెన్స్‌లో ఈ జాబ్ మేళా జరగనుంది. నవంబర్ 25న ఉదయం 8 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగుతుంది. అభ్యర్థులు ముందుగానే చేరుకోవాలని నిర్వాహకులు సూచిస్తున్నారు.

10వ తరగతి నుంచి పీజీ వరకు అవకాశం

ఈ జాబ్ మేళాకు విద్యార్హతల పరంగా విస్తృత అవకాశాలు కల్పిస్తున్నారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు పాల్గొనవచ్చు. ఫ్రెషర్లతో పాటు గతంలో ఉద్యోగ అనుభవం ఉన్న అభ్యర్థులకు కూడా అవకాశం ఉంటుంది. ఏ సంవత్సరంలో ఉత్తీర్ణులయ్యారనే నిబంధన లేకుండా అభ్యర్థులు హాజరుకావచ్చని నిర్వాహకులు తెలిపారు.తెలంగాణలోని అన్ని జిల్లాల అభ్యర్థులతో పాటు పొరుగు రాష్ట్రాల నిరుద్యోగులు కూడా ఈ మేళాలో పాల్గొనవచ్చు.

ఐటీ, బ్యాంకింగ్ సహా పలు రంగాల్లో ఉద్యోగాలు

ఈ జాబ్ మేళాలో మార్కెటింగ్, బ్యాంకింగ్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, బీపీఓ , ఫైనాన్స్, మేనేజ్‌మెంట్ తదితర విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. కంపెనీల అవసరాలకు అనుగుణంగా అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. ఎంపిక ప్రక్రియ పూర్తయిన తర్వాత అర్హులైన వారికి అక్కడికక్కడే ఆఫర్ లెటర్లు అందించే అవకాశం ఉంది. వేతనాలు, ఇతర ప్రయోజనాలు కంపెనీల నిబంధనల ప్రకారం ఉంటాయి.

అభ్యర్థులు తీసుకెళ్లాల్సిన సర్టిఫికెట్లు

విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లు.
ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ.
కనీసం ఐదు సెట్ల రెజ్యూమ్ లు (Resume).
పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు.

ముందుగా ప్రాథమిక స్క్రీనింగ్ నిర్వహించి, అనంతరం కంపెనీల ప్రతినిధులు నేరుగా ఇంటర్వ్యూలు చేపడతారు. అభ్యర్థులు ఉదయం 8 గంటలకే చేరుకుంటే ఎక్కువ కంపెనీల ప్రతినిధులను కలిసే అవకాశం ఉంటుందని నిర్వాహకులు సూచించారు. జాబ్ మేళాకు సంబంధించిన ఇతర వివరాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియపై సందేహాలు ఉన్నవారు 8374315052 నంబర్‌ను సంప్రదించవచ్చు.

యువ వైద్యులారా.. ఈ-ప్రిస్క్రిప్షన్ విధానాన్ని వాడండి : నడ్డా

యువ వైద్యులకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి జేపీ నడ్డా కీలక అభ్యర్థన చేశారు. ఈ-ప్రిస్క్రిప్షన్ విధానాన్ని పాటించి ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పుదుచ్చేరిలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ 15వ స్నాతకోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 816 మందికి వైద్య డిగ్రీలు ప్రదానం చేశారు. అనంతరం యువ డాక్టర్లను ఉద్దేశించి నడ్డా మాట్లాడుతూ... 'మీరంతా వైద్యులుగా మారుతున్నారంటే.. అది సమాజం మీకిచ్చిన ఓ వరం. అందువల్ల ప్రజలకు సేవ చేయాల్సిన సామాజిక బాధ్యత మీపై ఉంది' అని అన్నారు."నేను



విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పుడు.. చదువు మా జన్మ హక్కు అని చెప్పేవాడిని. అవును..విద్య అనేది ప్రతి ఒక్కరి జన్మహక్కు. అయితే, ప్రాథమిక, సెకెండరీ విద్య జన్మహక్కు కావొచ్చేమోగానీ.. వైద్య విద్య మాత్రం సమాజం మనకిచ్చే వరం అన్న సంగతి గుర్తుపెట్టుకోవాలి. సమాజం, ప్రభుత్వం అందిస్తున్న సహకారంతోనే వైద్య విద్య సాధ్యమవుతోంది" అని నడ్డా అన్నారు. వైద్య విద్యలో కొత్తగా 10 వేల గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ సీట్లను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు గతేడాది కేంద్ర ప్రభుత్వం రూ.15 వేల కోట్లు కేటాయించిందని చెప్పారు. ఒక్కో సీటుపై నాలుగేళ్లలో రూ.1.5 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు గుర్తు చేస్తూ.. అందుబాటులో ఉన్న అపకాశాలు, వనరులను ఉపయోగించుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని యువ డాక్టర్లను కోరారు.

లద్దాఖ్‌లో పాలనపై సోనమ్ వాంగ్‌చుక్ తీవ్ర వ్యాఖ్యలు

లద్దాఖ్‌లో పాలన తీరుపై పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. స్థానికుల అభిప్రాయాలతో సంబంధం లేకుండా ప్రభుత్వ నిర్ణయాలను వారిపై బలవంతంగా రుద్దుతున్నారని విమర్శించారు. వ్యూహాత్మకంగా సున్నితమైన ఈ సరిహద్దు ప్రాంతంలో ప్రజలను దూరం పెడితే.. జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా కల్పించడంతోపాటు రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ పరిధిలో చేర్చడం, భూముల రక్షణ, స్థానికులకు ఉద్యోగాల కల్పన తదితర డిమాండ్లతో లేహ్‌లో అందోళనలు జరుగుతున్నాయి. శనివారం ఈ ఆందోళనల్లో పాల్గొన్న వాంగ్‌చుక్.. లేహ్ అపెక్స్ బాడీ ఛైర్మన్ చెరింగ్ డోర్జేతో కలిసి మీడియాతో



మాట్లాడారు. ప్రస్తుత పాలనపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా లద్దాఖ్ ప్రజల హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు.లద్దాఖ్ ప్రజల వ్యవహారాన్ని కేవలం లెఫ్టినెంట్ గవర్నర్‌కో, హోం మంత్రిత్వశాఖకో వదిలేకుండా జాతీయ భద్రతా కోణంలో చూడాలని కోరారు. ఈ విషయంలో ప్రధాని మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జోక్యం చేసుకోవాలన్నారు. దేశంలోని ఇతర ప్రాంతాల పౌరులకు లభించే ప్రజాస్వామ్య హక్కులన్నీ.. లద్దాఖ్ ప్రజలకు అందేలా చూడాలని కేంద్రాన్ని కోరారు. స్థానిక ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల సమస్యలను పరిశీలించి.. పరిపాలన తీరుపై వారి అభిప్రాయాలను తెలుసుకునేందుకు కేంద్ర హోం మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఓ విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని వాంగ్‌చుక్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరుపట్ల స్థానిక ఉద్యోగులు కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నారని చెప్పారు.

భారత్ ఎదుగుదలను చూడలేకే.. పాక్‌కు చైనా మద్దతు

భారత్ ఎదుగుదలను చూడలేకే.. ఆపరేషన్ సిందూర్ సమయంలో చైనా..పాకిస్థాన్ కు సైనిక మద్దతిచ్చినట్లు అమెరికా కాంగ్రెస్ ప్యానెల్ వెల్లడించింది. అంతే కాకుండా భారత్‌ను అదుపులో ఉంచడానికి జిన్‌పింగ్ ప్రభుత్వం సరిహద్దుల వెంబడి సైనిక ఒత్తిడిని, పారిశ్రామిక సరఫరాలపై ఆంక్షలను విధిస్తోందని తెలిపింది. భారత్ ఎదుగుదలను అణచివేయాలనే కుట్రలో భాగంగానే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. యూఎస్-చైనా ఎకనామిక్ అండ్ సెక్యూరిటీ రివ్యూ కమిషన్ తన వార్షిక నివేదికలో ప్యానెల్ ఈ విషయాలు వెల్లడించింది. పొరుగు దేశం చేసే ఇటువంటి ఎత్తుగడలను ఎదుర్కోవడానికి భారత్..అమెరికాతో మరింత లోతైన నిఘా, సముద్ర, ఉత్పాదక సహకారాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చింది.

'ఆసియాలో చైనాను ఎదుర్కోవడంలో భారత్‌ది కీలక



పాత్ర. ఆ విషయం చైనాకు కూడా తెలుసు. అందువల్లే పలు రంగాల్లో భారత్‌ను ఎదగనీయకుండా చేయడానికి నిరంతరం పని చేస్తోంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో చైనా ప్రత్యక్షంగా పోరాటంలోకి దిగనప్పటికీ.. పాకిస్థాన్‌కు సాంకేతిక, సైనిక మద్దతు అందించింది. దానిని బలోపేతం చేయడానికి ప్రయత్నించింది. దీంతో భారత్‌లోనూ ఆందోళన నెలకొంది. పాకిస్థాన్‌కు మద్దతు ఇవ్వడమే కాకుండా.. సైనిక బలగాలను పెంచుకోవడం, హిందూ మహాసముద్రంలో తన నౌకాదళ ఉనికిని, గూఢచర్య కార్యకలాపాలను విస్తరించడం వంటి వాటిని చైనా కొనసాగిస్తోంది. ప్రస్తుతం భారత్-చైనా సంబంధాల పునరుద్ధరణకు ఇరు దేశాలు చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసీ) వెంబడి తన సామర్థ్యాన్ని పెంచుకోవడానికి చైనా విమానాశ్రయాలు, రైల్వేలు, లాజిస్టిక్స్‌ను విస్తరిస్తూనే ఉంది' అని అమెరికా కాంగ్రెస్ ప్యానెల్ పేర్కొంది.

పాక్‌కు సాయం చేశామని అంగీకరించిన చైనా..

ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు క్షేత్రస్థాయి సాంకేతిక సాయం అందించినట్లు ఇప్పటికే చైనా అంగీకరించింది. ఏవియేషన్ ఇండస్ట్రీ కార్పొరేషన్ ఆఫ్ చైనా (ఏవీఐసీ)కు చెందిన ఓ ఇంజినీర్ ఈ విషయాన్ని వెల్లడించారు.

ఏఐ 'కిల్లర్ రోబో'లకు కళ్లెం పడేనా..?

కృత్రిమ మేధ ఆధారిత 'కిల్లర్ రోబో' లు, డ్రోన్లపై ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతోన్న తరుణంలో వీటిపై నియంత్రణ ఉండాలనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇందుకోసం కఠినమైన నిబంధనలను రూపొందించేందుకు ఐరాస వేదికగా జరిగిన ప్రయత్నాలు మరోసారి విఫలమయ్యాయి. అయితే, వీటికి సంబంధించి వచ్చే రెండేళ్లలోపు కొత్త నిబంధనలను తీసుకురావడానికి మరిన్ని చర్చలు జరపడానికి మాత్రం ప్రపంచ దేశాలు అంగీకరించాయి.స్వయంగా లక్ష్యాలను గుర్తించి, వాటిపై దాడి చేసి ధ్వంసం చేయగల సామర్థ్యమున్న ఆయుధ వ్యవస్థలను కిల్లర్ రోబోలుగా వ్యవహరిస్తారు. అయితే, వీటిని నియంత్రించాల్సిన అవసరం ఉందని అనేక దేశాలు సహా స్వచ్ఛంద సంస్థలు అభిప్రాయపడుతున్నాయి. ఇందుకోసం చట్టబద్ధమైన నిబంధనలు రూపొందించే ప్రక్రియను నీరుగారుస్తున్నారని 300 సంస్థల 'స్టాప్ కిల్లర్ రోబోల' కూటమి విమర్శిస్తోంది. ఈ క్రమంలో ఐక్యరాజ్యసమితి నేతృత్వంలో జెనీవా వేదికగా వారంపాటు జరిగిన సదస్సులో ఇదే అంశంపై చర్చలు జరిగాయి. ఇందులో 128 దేశాలు పాల్గొనగా.. దాదాపు వంద దేశాలు కిల్లర్ రోబోల నియంత్రణలకు మద్దతుగా నిలిచాయి.ఏఐ ఆధారిత ఆయుధాల తయారీలో అగ్రగామిగా ఉన్న రష్యా, అమెరికా, ఇజ్రాయెల్ తదితర దేశాలు మాత్రం అనేక అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. దీంతో పూర్తి స్థాయి ఒప్పందం జరగకుండానే ఈ చర్చలు ముగిశాయి. కఠిన నిబంధనల విషయంలో ఏకాభిప్రాయం రాకపోయినప్పటికీ చర్చలను మరో రెండేళ్లపాటు కొనసాగించాలని నిర్ణయించడం సానుకూల అంశమేనని పలువురు దౌత్యవేత్తలు అభిప్రాయపడ్డారు.

ఒడిశా టు అచ్చంపేట..

గంజాయి నెట్‌వర్క్ గుట్టురట్టు!

రెండోపేజీ తరువాయి

నిందితుల దగ్గరి నుంచి 7.44 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు పోలీసులు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.3.72 లక్షలు ఉంటుందని తెలిపారు అధికారులు.

నిందితుల నుంచి ఒక బైక్, మూడు సెల్‌ఫోన్లు, రూ.21 వేల నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గంజాయి ప్యాకింగ్‌కు ఉపయోగించే ఎలక్ట్రానిక్ వెయింగ్ మిషన్, ప్యాకింగ్ మిషన్ సీజ్ చేశామని.. ఒడిశాలోని మల్కన్‌గిరి జిల్లా కలిమెల గ్రామం నుంచి అచ్చంపేటకు గంజాయి సరఫరా చేస్తున్నట్లు విచారణలో తేలిందని వెల్లడించారు పోలీసులు.

నిందితులు ఒడిశాకు చెందిన హరి అనే వ్యక్తి నుంచి గంజాయి కొనుగోలు చేస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ప్రధాన నిందితుడు మహమ్మద్ రసూల్ బాబా, మరో నిందితుడు పుట్టపాగ రాజేష్ లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రసూల్ బాబా గతంలో హైదరాబాద్‌లో జెప్టో డెలివరీ ఎగ్జిక్యూటివ్‌గా పని చేశాడని.. డెలివరీ ఉద్యోగ సమయంలో గంజాయి వినియోగదారులతో పరిచయాలు పెంచుకున్నట్లు విచారణలో వెల్లడైందని తెలిపారు పోలీసులు.

రసూల్ 2025 నవంబర్‌లో ఒడిశాకు వెళ్లి రూ.25 వేలకు 16 కిలోల గంజాయి కొనుగోలు చేశాడని.. ఛత్తీస్‌గఢ్‌లోని సీసీ కుంట పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో పోలీసులకు పట్టుబడ్డాడని తెలిపారు. దంతెవాడ జైలులో సుమారు ఐదు నెలల 20 రోజులు జ్యుడీషియల్ కస్టడీలో కూడా ఉన్నాడని తెలిపారు పోలీసులు.

కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి రాజగోపాల్‌రెడ్డికి ఫోన్

రెండోపేజీ తరువాయి

కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఫోన్ కాల్ వచ్చింది. ఈ నెల 23న కొత్త ఇన్‌ఛార్జ్ సందీప్‌తో సమావేశం కావాలని ఏఐసీసీ కార్యదర్శి సూచించారు. మరోవైపు రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై పీసీసీ అధినేత మహేశ్‌కుమార్ గౌడ్ స్పందించారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువైందని.. రాజగోపాల్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి వ్యాఖ్యలను ఏఐసీసీ పరిశీలిస్తోందని తెలిపారు. క్రమ శిక్షణ చర్యలపై ఏఐసీసీ స్పందిస్తుందని చెప్పారు.అదృష్టం కొద్దీ దక్కిన అధికారంతో అవినీతికి పాల్పడే, ప్రజావసరాలను విస్మరించి పాలన సాగించే పాలకులను తెలంగాణ ప్రజానీకం, చరిత్ర ఎన్నటికీ క్షమించదని నిన్న రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

హైదరాబాద్‌లో విచ్చలవిడిగా డ్రగ్స్: కిషన్‌రెడ్డి!

రెండోపేజీ తరువాయి

"హైదరాబాద్‌లో మూతపడ్డ కంపెనీల్లో డ్రగ్స్ తయారీ చేస్తున్నారు. నగరంలో పలుచోట్ల టెర్రాస్‌పైనా గంజాయి మొక్కలు పెంచుతున్నారు. యువతను రక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది. 2029 నాటికి డ్రగ్స్ రహిత దేశంగా మార్చాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది" అని కిషన్‌రెడ్డి అన్నారు.

మన దేశాన్ని నాశనం చేయాలని ఇతర దేశాలు కుట్రలు చేస్తున్నాయని ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి అన్నారు. నషా ముక్త్ భారత్ సంకల్పం కోసం అందరం కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని డ్రగ్స్ కేసులు నమోదు చేసింది..? ఎంత మందిని అరెస్ట్ చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

KCR ఫామ్‌హౌస్ భూముల లెక్కలు బయటపెడతాం!

రెండోపేజీ తరువాయి

రాష్ట్రంలో భూభారతి పోర్టల్ సాంకేతిక సమస్యలు దాదాపు పరిష్కారం అయ్యాయని తెలిపారు.

డయాఫ్రమ్ వాల్ అని సీకెంట్ పైల్స్ ఫైల్స్

కాళేశ్వరం ప్రాజెక్ట్ కు సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన డీపీఆర్ లో డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తామని చెప్పి, ఎలాంటి అనుమతులు లేకుండా మూడు బ్యారేజీల్లోనూ సీకెంట్ పైల్స్ వాడారని మంత్రి పొంగులేటి అన్నారు. సీకెంట్ పైల్స్ వాడటం వల్లే బ్యారేజీలు కుంగిపోయాయని పేర్కొన్నారు. డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తేనే బ్యారేజీలు నిలబడతాయని చెప్పారు. డయాఫ్రమ్ వాల్ కాకుండా సీకెంట్ పైల్స్ ఎందుకు వాడారో కేసీఆర్ సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ రూ.వేల కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారని ఆరోపించారు.

యుద్ధం ఎప్పుడు చేయాలో అప్పుడే చేస్తాం..

తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని మంత్రి పొంగులేటి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ఆట ఎలా ఆడాలో, విపక్షాలను ఎలా కట్టడి చేయాలో తమకు బాగా తెలుసని ఆసక్తికర వ్యాఖ్యలు. ఖచ్చితంగా మళ్లీ గోల్ కొట్టి అధికారంలోకి వస్తామని జోస్యం చెప్పారు. ఎప్పుడు యుద్ధం చేయాలో అప్పుడే చేస్తామని, ఆ యుద్ధంలో గెలిచి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీజేపీ పని అయిపోయిందని, ప్రస్తుతం ఉన్న 8 మంది ఎమ్మెల్యేలను కాపాడు కుంటేనే గొప్ప అని ఆయన ఎద్దేవా చేశారు. ఇక, కాంగ్రెస్ పార్టీలో తాను ఎంతో కంఫర్ట్ ఉన్నానని పొంగులేటి స్పష్టం చేశారు.

భాజపాలో చేరిన యుజ్వేంద్ర చాహల్



భారత క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ భాజపాలో చేరారు. జాతీయ ఓబీసీ మోర్చా కార్యవర్గ కమిటీ ప్రత్యేక ఆహ్వానితుడిగా ఆయన్ను పార్టీ నియమించింది. భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఆదేశాల మేరకు ఈ నియామకాన్ని చేపట్టారు. అంతకుముందు చాహల్.. ఓబీసీ మోర్చా అధ్యక్షుడు అమర్‌పాల్ మౌర్యతో భేటీ అయ్యారు. మరోవైపు ఓబీసీ మోర్చాలో 37 మందిని జాతీయ కార్యవర్గ సభ్యులుగా, ఏడుగురిని జాతీయ ఉపాధ్యక్షులుగా, ముగ్గురిని జాతీయ ప్రధాన కార్యదర్శులుగా, ఏడుగురిని జాతీయ కార్యదర్శులుగా భాజపా నియమించింది.

దళితులకు క్షమాపణ చెప్పాకే కరీంనగర్‌లో అడుగుపెట్టాలి.. లేకుంటే బీజేపీ పాదయాత్రను అడ్డుకుంటాం

- దమ్ముంటే దళితవాడల్లో పాదయాత్ర చేయండి.. బీజేపీ నేతలకు జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్ సవాల్

కరీంనగర్, నవంబర్ 21(నేటితరం)
హల్ద్వానీ ఘటనపై బీజేపీ జాతీయ నాయకత్వం దళిత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పిన తర్వాతే కరీంనగర్ గడ్డపై అడుగుపెట్టాలని, లేనిపక్షంలో ఈ నెల 23న కరీంనగర్‌లో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ నిర్వహించనున్న పాదయాత్రను అడ్డుకుంటామని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్ హెచ్చరించారు.
హల్ద్వానీలో ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు, దళిత నేత మల్లికార్జున ఖర్గే పర్యటించిన ప్రాంగణాన్ని ఆయన పర్యటన అనంతరం అపవిత్రమైందంటూ బీజేపీ నాయకులు పసుపు నీళ్లు, గంగాజలంతో శుద్ధి చేసి హోమాలు నిర్వహించడం యావత్ దళిత సమాజ ఆత్మగౌరవాన్ని అవమానించడమేనని ఆయన మండిపడ్డారు. ఈ ఘటనపై బీజేపీ అగ్రనాయకత్వం మౌనం వహించడం, కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించకపోవడం, స్థానిక బీజేపీ నాయకులు ఈ చర్యలను సమర్థించడం వారి దళిత వ్యతిరేక వైఖరికి నిదర్శనమని విమర్శించారు.
గతంలో పార్లమెంటు సాక్షిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా దళిత సమాజాన్ని తీవ్రంగా బాధించాయని గుర్తుచేశారు. రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచనలు దళితులకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు, సమానత్వ హక్కులు, సామాజిక న్యాయానికి ముప్పుగా పరిణమించే ప్రమాదం



ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ పాలనలో దేశవ్యాప్తంగా దళితులపై దాడులు, కులవివక్ష ఘటనలు పెరుగుతున్నాయని ఆరోపిస్తూ, ఇదేనా బీజేపీ చెప్పే 'సబ్ కా సాథ్ – సబ్ కా వికాస్' అని ప్రశ్నించారు.
బీజేపీ నాయకులకు నిజంగా దళితుల పట్ల చిత్తశుద్ధి ఉంటే కరీంనగర్‌లోని దళితవాడల నుంచి పాదయాత్ర ప్రారంభించాలని అరుణ్ కుమార్ సవాల్ విసిరారు. అలా చేయలేని పక్షంలో కరీంనగర్ కోర్టు చౌరస్తాలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా దళిత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.
కరీంనగర్ జిల్లా దళిత సమాజం ఎంతో చైతన్యవంతమైనదని, బీజేపీ నాయకుల కులవివక్ష రాజకీయాలను అర్థం చేసుకోలేనంత అమాయకులు కాదని అన్నారు. బీజేపీ నాయకులు క్షమాపణ చెప్పని పక్షంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో తీవ్ర నిరసన కార్యక్రమాలు చేపట్టి, బీజేపీ పాదయాత్రను అడ్డుకుంటామని హెచ్చరించారు. దళితుల ఆత్మగౌరవం విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తే లేదని, ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ అసెంబ్లీ అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కార్యదర్శి ఆరెపల్లి రాహుల్, దళిత నాయకులు కంపెల్లి కీర్తి కుమార్, దండి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో చేనేత బోర్డు మెంబర్ ఎన్నిక కావడం గర్వకారణం

- చేనేత కార్మిక సంఘుల ఆధ్వర్యంలో కర్నాటి వజ్రమ్మ వెంకటేశం కు సన్మానం

గట్టుప్పల్. నవంబర్21.నేటితరం
జాతీయ చేనేత కో అపరేటివ్ బోర్డు మెంబర్ గా ఎన్నికైన కర్నాటి వజమ్మ వెంకటేశం ను స్థానిక మండల గ్రామ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలిసి ఘనంగా సన్మానించి రాష్ట్ర కార్మిక సంఘం ఆధ్వర్యంలో మెమెంటో అందజేశారు.జాతీయ స్థాయిలో చేనేత బోర్డు మెంబర్ గా ఎన్నిక కావడం గర్వకారణమని కొనియాడారు.చేనేత



కార్మికుల సంక్షేమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని జాతీయ స్థాయిలో మన ఉత్పత్తులను అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వివిధ చేనేత కార్మికుల సమస్యలను వారి దృష్టి కి తీసుకెళ్లారు. తెలిపారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక రాష్ట్ర కమిటీ సభ్యులు కర్నాటి వెంకటేశం తుకారం.కార్మిక సంఘం మండల అధ్యక్షులు గంజి కృష్ణయ్య,కార్మిక సంఘం గ్రామ అధ్యక్షుడు అందే రాము,నామని స్వామి,చేరుపల్లి కృష్ణయ్య,ఏలే శివ శంకర్,చేరుపల్లి రమేష్ నరేష్,గంజి జయరాములు,సురేపల్లి మాణిక్యం, సామల అంజనేయులు, రవ్వ రాములు, సంగెపు శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ జీవిత బీమా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా

- గజ్వేల్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు అశోక్ రెడ్డి



గజ్వేల్ నవంబర్ 21, (నేటి తరం)
నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పేదలకు ఎంతో మేలు చేస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గజ్వేల్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు, పిడిచెడ్ సర్పంచ్ అశోక్ రెడ్డి పేర్కొన్నారు.
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం దాచారంలో ఈ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నాయకులు, గ్రామస్తుల సమక్షంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న అశోక్ రెడ్డి మాట్లాడుతూ,అనుకోని ప్రమాదాలు లేదా అనారోగ్యంతో ఇంటి పెద్దను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో పడే పేద కుటుంబాలకు ఈ బీమా పథకం అండగా నిలుస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ అధ్యక్షులు మల్లారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుఖేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చెన్న రెడ్డి, గ్రామ పంచాయతీ పాలక వర్గం,ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు

- తెనుగువాడ 18వ వార్డులో జెండా ఎగురవేసిన జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య





పెద్దపల్లి, నవంబర్ 21 :
ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పెద్దపల్లి పట్టణంలోని తెనుగువాడ 18వ వార్డులో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు కొలిపాక నరసయ్య జెండా ఎగురవేసి మత్స్యకారులకు దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కొలిపాక నరసయ్య మాట్లాడుతూ.. మత్స్యకారుల ఐక్యత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తరతరాలుగా చేపల వేటను వృత్తిగా చేసుకొని జీవనం సాగిస్తున్న మత్స్యకారుల శ్రమకు సమాజంలో తగిన గుర్తింపు రావాలన్నారు. మత్స్యకారుల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వాలు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.మత్స్యకారుల హక్కుల సాధనకు ఐక్యంగా కృషి చేయాలని, సంఘటితంగా ఉన్నప్పుడే సమాజంలో అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మౌటం నర్సింగం, భూతగడ్డ తిరుపతి, భూతగడ్డ సారయ్య, కొలిపాక లక్ష్మణ్, వేల్పుల రాజేశం, మౌటం శంకర్, ఆశాలు, వేల్పుల కనుకయ్య, వేల్పుల సంతోష్, గంగుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద యువతి వివాహానికి లయన్స్ క్లబ్ ఆపన్నహస్తం

- పుస్తెమట్టల కోసం రూ. 50 వేల నగదు అందజేత




పెద్దపల్లి,నవంబర్ 21:(నేటి తరం జిల్లా ప్రతినిధి)
ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఒక నిరుపేద కుటుంబంలోని ఆడబిడ్డ వివాహానికి లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి రంగనాయక సభ్యులు అండగా నిలిచి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.మండలం లోని ముత్తారం గ్రామానికి చెందిన అంకం మాధవి–మల్లయ్య దంపతుల కుమార్తె సౌజన్య వివాహం రాజ్ కుమార్‌తో నిశ్చయమైంది.పెళ్లి ఖర్చులు, పుస్తెమట్టల కొనుగోలు కోసం ఆ కుటుంబం లయన్స్ క్లబ్ ప్రతినిధులను ఆశ్రయించగా, వారు తక్షణమే స్పందించారు.క్లబ్ సభ్యులందరి సహకారంతో సేకరించిన రూ. 50వేల నగదును శనివారం పెళ్లి కూతురు కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ లింగాల తిరుపతి రెడ్డి,కార్యదర్శి తాళ్ల మురళీకృష్ణ,కోశాధికారి వీరబోయిన స్వామి,డిసి రూరల్ సర్వీసెస్ సభ్యులు కొమ్ము కరుణాకర్,ఉపాధ్యక్షులు నల్ల మధుకర్ రెడ్డి,పూర్వ అధ్యక్షులు అనుమాండ్ల శ్రీనివాస్ రెడ్డి,సభ్యులు బండి సంపత్,దిడ్డి శ్రీనివాస్,వీరబోయిన శ్రీకాంత్, పులిపాక రవీందర్,మల్లారపు శంకర్,కీర్తి రాయగట్ట తదితరులు పాల్గొన్నారు.

రెండవ వార్డులో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కార్యక్రమం ప్రారంభం

- తెలంగాణ ప్రజలకు అండగా నిలుస్తున్న రేవంతన్న ప్రభుత్వం --
- మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి.మాజీ కౌన్సిలర్ శాహానాజ్ సమీర్.





గజ్వేల్ నవంబర్ 21, (నేటి తరం)
గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని రెండవ వార్డులో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తుంకుంట నర్సారెడ్డి. పాల్గొన్నారు.ఈ సందర్భంగా వార్డు ప్రజలను ఉద్దేశించి నర్సారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.
కుటుంబ పెద్దను కోల్పోయినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా అండగా నిలవాలనే గొప్ప సంకల్పంతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ప్రజలకు భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలు, రూ.10 లక్షల ఆరోగ్య బీమా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, అర్హులైన వారికి రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వివరించారు.ప్రజల అవసరాలు, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని, రాబోయే రోజుల్లో కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రజలకు అందేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేస్తారని నర్సారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు సర్దార్ ఖాన్ ,రెండవ వార్డు మాజీ కౌన్సిలర్ షహనాజ్ సమీర్, మైనారిటీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సమీర్, కౌన్సిలర్లు నరసింహారెడ్డి, నాయిని యాదగిరి, గుంటుకు శ్రీను, నక్క రాములు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ జహీర్, గాడి పల్లి శ్రీనివాస్ ,వార్డు అధ్యక్షుడు మొహమ్మద్ ఉస్మాన్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జమీల్, మున్నా, అజీమ్, సమీర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు హాజరయ్యారు.

బాలల హక్కుల ప్రకటన.. మానవతకు అంతర్జాతీయ చిరునామా!

బాల్యం అనేది ఒక మనిషి జీవితంలో తిరిగి పొందలేని అమూల్యమైన దశ. ఆ వయసులో పిల్లలకు కావాల్సింది పుస్తకాల బరువు మాత్రమే కాదు.. ప్రేమను పంచే కుటుంబం, భద్రత కల్పించే సమాజం, కలలను సాకారం చేసుకునే స్వేచ్ఛ. ఆకలి, పేదరికం, వివక్ష, శ్రమదోపిడీ మధ్య బాల్యం నలిగిపోతే ఒక వ్యక్తి భవిష్యత్తే కాదు, సమాజపు పురోగతి కూడా ప్రశ్నార్థకమవుతుంది. ప్రతి బిడ్డను ఒక సంపూర్ణ మనిషిగా గుర్తించి, తనదైన హక్కులతో ఎదిగే అవకాశం కల్పించాలనే మానవీయ ఆలోచన ప్రపంచవ్యాప్తంగా బలపడటానికి ఐక్యరాజ్యసమితి తీసుకున్న నిర్ణయం చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.
1959 నవంబర్ 20న ఐక్యరాజ్యసమితి సాధారణ సభ బాలల హక్కుల ప్రకటనను ఏకగ్రీవంగా ఆమోదించింది. తీర్మానం 1386 (ఎ×ఎ) ద్వారా వెలువడిన ఈ ప్రకటనలో పది ప్రధాన సూత్రాలను పొందుపరిచారు. బాలలకు ప్రత్యేక రక్షణ, సమాన అవకాశాలు, ఆరోగ్యకరమైన ఎదుగుదల, విద్య, పోషకాహారం, వైద్యసేవలు, ప్రేమతో కూడిన కుటుంబ వాతావరణం అందాలని స్పష్టం చేసింది. బాల్యం అనేది పెద్దల దయాదాక్షిణ్యాలపై ఆధారపడే దశ కాదని, గౌరవంతో జీవించాల్సిన హక్కు కలిగిన జీవిత ప్రయాణమని ప్రపంచానికి తెలియజేసింది.
ఈ ప్రకటనలోని తొలి సందేశం ప్రతి బిడ్డ సమాన గౌరవానికి అర్హుడనే భావన. పుట్టిన ప్రదేశం, భాష, మతం, కుటుంబ ఆర్థిక స్థితి, సామాజిక నేపథ్యం వంటి కారణాలతో ఏ చిన్నారికీ అన్యాయం జరగకూడదు. పుట్టిన వెంటనే పేరు, జాతీయతతో గుర్తింపు పొందే హక్కు ఉండాలి. శారీరకంగా, మానసికంగా, సామాజికంగా ఆరోగ్యవంతంగా ఎదగడానికి అవసరమైన పరిస్థితులు కల్పించాలి. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు వారి పరిస్థితులకు తగిన విద్య, సంరక్షణ, వైద్య సహాయం అందాలి. ప్రతి బిడ్డలోని ప్రత్యేకతను గుర్తించడం నాగరిక సమాజపు లక్షణం.
విద్య అనేది పిల్లల జీవితంలో వెలుగులు నింపే సాధనం. పాఠశాల గడప తొక్కని బాల్యం ఎన్నో అవకాశాలకు దూరమవుతుంది. చదువు ద్వారా అక్షరజ్ఞానం మాత్రమే కాకుండా ఆలోచించే శక్తి, ప్రశ్నించే ధైర్యం, నిర్ణయాలు తీసుకునే పరిణతి అలవడతాయి. ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో పేదరికం, యుద్ధాలు, వలసలు, ప్రకృతి వైపరీత్యాలు చిన్నారుల చదువుకు ఆటంకాలుగా మారుతున్నాయి. కొన్ని చోట్ల పాఠశాలలకు వెళ్లాల్సిన వయసులోనే పిల్లలు కుటుంబ పోషణ కోసం పనుల్లోకి దిగుతున్నారు. వారి చేతుల్లో ఉండాల్సిన పుస్తకాల స్థానంలో పనిముట్లు కనిపించడం మన సమాజం ఆలోచించాల్సిన అంశం.
ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాల్లో ఆహార కొరత, వైద్య సదుపాయాల లేమి బాలల ఎదుగుదలను ప్రభావితం చేస్తుంటే, ఆసియాలోని కొన్ని ప్రాంతాల్లో బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, విద్యకు దూరమవుతున్న బాలికల సమస్యలు కనిపిస్తున్నాయి. యుద్ధ ప్రభావిత ప్రాంతాల్లో ఇళ్లు కోల్పోయి, కుటుంబ సభ్యులకు దూరమై శరణార్థి శిబిరాల్లో జీవిస్తున్న చిన్నారుల పరిస్థితి మరింత హృదయవిదారకం. యూరప్, అమెరికా వంటి అభివృద్ధి చెందిన ప్రాంతాల్లోనూ పిల్లల మానసిక ఆరోగ్యం, ఒంటరితనం, ఆన్‌లైన్ వేధింపులు కొత్త సవాళ్లుగా మారుతున్నాయి. భౌగోళిక సరిహద్దులు వేరైనా బాలల అవసరాలు, వారి కలలు మాత్రం ఒక్కటే.
బాలల హక్కుల ప్రకటన ఆమోదంతో అంతర్జాతీయ సమాజంలో ఒక బలమైన చర్చకు పునాది పడింది. దాని ప్రభావంతో బాలల సంక్షేమానికి సంబంధించిన చట్టాలు, విధానాలు, కార్యక్రమాల రూపకల్పనకు మరింత ప్రాధాన్యం లభించింది. అనంతరం 1989 నవంబర్ 20న ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల ఒప్పందాన్ని ఆమోదించడం ఈ ప్రయాణంలో మరో కీలక ఘట్టం. 1959 ప్రకటనలో ప్రతిపాదించిన విలువలకు మరింత విస్తృతమైన అంతర్జాతీయ న్యాయపరమైన రూపం లభించింది. బాలల అభిప్రాయాలకు గౌరవం, వారి ప్రయోజనాలకు ప్రాధాన్యం, వివక్షకు తావులేని రక్షణ వంటి అంశాలు మరింత స్పష్టత పొందాయి.
నేటి కాలంలో బాలల భద్రతకు కొత్త అర్థాలు ఏర్పడుతున్నాయి. స్మార్ట్‌ఫోన్లు, సామాజిక మాధ్యమాలు, అంతర్జాలం పిల్లలకు విజ్ఞానాన్ని అందిస్తున్నప్పటికీ, వాటి వెనుక ప్రమాదాలూ పొంచి ఉన్నాయి. అపరిచితుల పరిచయాలు, వ్యక్తిగత సమాచార దుర్వినియోగం, సైబర్ వేధింపులు, వయసుకు మించిన దృశ్యాల ప్రభావం వారి బాల్యాన్ని కలవరపెడుతున్నాయి. పిల్లలను సాంకేతికతకు దూరం చేయడం పరిష్కారం కాదు; దాన్ని బాధ్యతగా వినియోగించే అవగాహన కల్పించడమే అవసరం. తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడాలి. వారి భయాలు, సందేహాలు, ఇష్టాయిష్టాలను శ్రద్ధగా వినాలి.
బాలల హక్కులను కాపాడటం ఒక్క పాలనా వ్యవస్థ బాధ్యత మాత్రమే కాదు. కుటుంబం నుంచి పాఠశాల వరకు, స్థానిక సమాజం నుంచి అంతర్జాతీయ సంస్థల వరకు ప్రతి ఒక్కరికీ ఇందులో భాగస్వామ్యం ఉంది. పిల్లలపై హింస, నిర్లక్ష్యం, వివక్ష కనిపించినప్పుడు మౌనంగా ఉండకుండా తగిన సహాయం అందించాలి. బాల కార్మికత్వాన్ని ప్రోత్సహించే పరిస్థితులను తగ్గించాలి. బాలికల చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలి. పేద కుటుంబాల చిన్నారులు కూడా నాణ్యమైన విద్య, పోషకాహారం, వైద్యసేవలు పొందేలా సమష్టి కృషి జరగాలి. పిల్లల మాట వినడం, వారి అభిరుచులను గౌరవించడం కూడా హక్కుల పరిరక్షణలో భాగమే.
ప్రతి బిడ్డ కళ్లలో ఒక కల ఉంటుంది. ఆ కలకు రెక్కలు రావాలంటే భద్రమైన బాల్యం, నాణ్యమైన విద్య, ప్రేమతో కూడిన వాతావరణం అవసరం. బాలల హక్కుల ప్రకటన మనకు అందించిన గొప్ప సందేశం ఇదే. చిన్నారులను రేపటి పౌరులుగా మాత్రమే చూడకుండా, నేటి సమాజంలో గౌరవం, రక్షణ, అవకాశాలకు అర్హులైన వ్యక్తులుగా గుర్తించాలి. వారి చిరునవ్వు వెనుక ఆకలి ఉండకూడదు, వారి చేతుల్లోని పుస్తకాలను శ్రమ భర్తీ చేయకూడదు, వారి కలలను వివక్ష అడ్డుకోకూడదు. బాల్యం వికసించిన చోటే మానవత్వం పరిమళిస్తుంది. ఆ పరిమళాన్ని ప్రతి ఇంటికీ, ప్రతి బడికీ, ప్రతి బిడ్డ జీవితానికీ చేర్చగలిగినప్పుడే 1959లో వెలువడిన ఆ ప్రకటనకు మనం నిజమైన గౌరవం ఇచ్చినవారమవుతాం.



చిటికెన కిరణ్ కుమార్
ప్రముఖ సాహితీవేత్త, విమర్శకులు
ఐ బి ఆర్ ఎఫ్ సభ్యులు
సెల్: 9490841284

ప్రజ్ఞాపూర్‌లో ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవం

- ముదిరాజ్‌ల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి–
- రాష్ట్ర నాయకులు కొట్టాల యాదగిరి ముదిరాజ్





గజ్వేల్ నవంబర్ 21, (నేటి తరం)
సిద్దిపేట జిల్లా గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ముదిరాజ్ సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేకు కట్ చేసి మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ.. మత్స్యకారులందరికీ ప్రపంచ మత్స్యకార దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తరతరాలుగా మత్స్య వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న ముదిరాజ్ కులస్తుల సంక్షేమానికి, ఆర్థిక అభ్యున్నతికి ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. చెరువులపై మత్స్యకారులకే పూర్తి హక్కులు కల్పించాలని, సబ్సిడీపై వలలు, ద్విచక్ర వాహనాలు మరియు మత్స్య సంపద పెంపుదలకు నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ముదిరాజ్‌లంతా ఐక్యమత్యంతో ఉండి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా మత్స్యకార డైరెక్టర్, ప్రజ్ఞాపూర్ చేపల సొసైటీ అధ్యక్షులు ఎల్ల మల్లేశం, ఉపాధ్యక్షులు కొత్తల్లా సత్తయ్య, ప్రజ్ఞాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మరికంటి కనకయ్య, కాటు జయరాములు, ఉపాధ్యక్షులు శ్రీరాం సంతోష్, ఎల్ల వెంకటేష్, కోశాధికారులు శ్రీకాంత్, గుర్రాల నరేష్, ముదిరాజ్ సంఘ సభ్యులు అశోక్, శ్రీనివాస్, రాజు, రమేష్, స్వామి, కరుణాకర్, శ్రీనివాస్, వెంకటేష్, కృష్ణ, కర్ణాకర్, శ్రీకాంత్, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేత పరిశ్రమ.. నైపుణ్యం వెనుక నిత్యపోరాటం

వస్త్రం మనిషి జీవితంలో ఒక నిత్యావసరం. దాని రంగులు, డిజైన్లు, నాణ్యత, అందం మనల్ని ఆకర్షిస్తాయి. ఒక అందమైన చీరను చూసినప్పుడు దాని అంచులలోని నైపుణ్యం, రంగుల కలయికలోని సృజనాత్మకత మనకు కనిపిస్తాయి. కానీ ఆ అందం వెనుక ఎంతమంది కార్మికుల శ్రమ దాగి ఉందో ఒక్కసారి ఆలోచించామా? ఒక వస్త్రం రూపుదిద్దుకోవడానికి మగ్గంపై పనిచేసే నేత కార్మికుడి కృషి మాత్రమే కాదు, దానికి ముందు, తర్వాత అనేక అనుబంధ పరిశ్రమల్లో పనిచేసే వందలాది చేతుల సహకారం ఉంటుంది. వారి కంటి చూపు నుంచి చేతుల కదలికల వరకు, శ్వాస నుంచి శారీరక ఓర్పు వరకు ప్రతి అంశం పనితో ముడిపడి ఉంటుంది. మనం ధరించే వస్త్రం వెనుక ఒక పరిశ్రమ ప్రపంచం, ఆ ప్రపంచంలో ఎన్నో శ్రమజీవుల జీవితాలు ఉంటాయి.

వస్త్ర పరిశ్రమ అనేది ఒకే చోట జరిగే తయారీ ప్రక్రియ కాదు. పత్తి లేదా ఇతర నూలు రకాల సిద్ధీకరణ నుంచి అద్దకం, సైజింగ్, వార్పింగ్, బీమ్‌ల తయారీ, కోన్‌ల తయారీ, నూలు చుట్టడం, మగ్గాలపై నేత, వస్త్రానికి తుది మెరుగులు దిద్దడం వరకు అనేక విభాగాలు పరస్పరం అనుసంధానమై పనిచేస్తాయి. ప్రతి విభాగానికి ప్రత్యేకమైన పనితీరు, అనుభవం, నైపుణ్యం అవసరం. ఒక విభాగంలో పని ఆగిపోయినా దాని ప్రభావం తదుపరి విభాగాలపై పడుతుంది. అందువల్ల ఈ పరిశ్రమలో పనిచేసే ప్రతి కార్మికుడి పాత్ర విలువైనదే. వస్త్రం తయారయ్యే ప్రయాణంలో ప్రతి దశ వెనుక ఒక మనిషి శ్రమ ఉంటుందని గుర్తించాలి.

మగ్గం వద్ద పనిచేసే నేత కార్మికుడి పనిని పరిశీలిస్తే అతని ఏకాగ్రత ఎంత ముఖ్యమో అర్థమవుతుంది. వేలాది దారాలు ఒక క్రమంలో అమరినప్పుడు వాటిలో చిన్నపాటి తేడాను కూడా గుర్తించాలి. ఏదైనా పోగు తెగినా, దారం తప్పుగా అమరినా, నేతలో లోపం ఏర్పడినా వెంటనే సరిచేయాలి. యంత్రం వేగంగా పనిచేస్తున్నప్పుడు ఈ పరిశీలన మరింత అప్రమత్తతను కోరుతుంది. గంటల తరబడి దారాలను నిశితంగా గమనించడం వల్ల కళ్లపై ఒత్తిడి పెరుగుతుంది. కళ్లలో మంట, నీరు కారడం, అలసట, తలనొప్పి వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. వస్త్రంలో కనిపించే ప్రతి పోగు వెనుక కార్మికుడి కంటి ఏకాగ్రత ఎంతగా ఉందో మనం అర్థం చేసుకోవాలి.

మగ్గాల పరిశ్రమలో మరో ముఖ్యమైన సమస్య యంత్రాల శబ్దం. ముఖ్యంగా పవర్‌లూమ్‌లలో అనేక యంత్రాలు ఒకేసారి పనిచేసినప్పుడు శబ్ద తీవ్రత అధికంగా ఉంటుంది. రోజూ ఎక్కువ గంటలు ఈ వాతావరణంలో పనిచేసే కార్మికుల వినికిడి శక్తిపై ప్రభావం పడవచ్చు. చెవుల్లో మోగుతున్నట్లు అనిపించడం, మాటలు స్పష్టంగా వినిపించకపోవడం వంటి ఇబ్బందులు దీర్ఘకాలంలో తలెత్తే ప్రమాదం ఉంది. యంత్రాల మధ్య పనిచేసే వ్యక్తి తన పనిని సరిగ్గా నిర్వహించడంతోపాటు చుట్టూ జరిగే కదలికలను కూడా గమనించాలి. అందువల్ల శబ్ద నియంత్రణ, చెవుల రక్షణకు తగిన పరికరాలు అందించడం పరిశ్రమల బాధ్యతలో భాగం కావాలి.

చేతులు, కాళ్ల శ్రమ కూడా ప్రత్యేకంగా చెప్పుకోవాలి. దారాలను సరిచేయడం, తెగిన పోగులను కలపడం, జోటాలను అమర్చడం, యంత్రాల పనితీరును పర్యవేక్షించడం వంటి పనుల్లో రెండు చేతులూ నిరంతరం నిమగ్నమై ఉంటాయి. సంప్రదాయ నేత మగ్గాల వద్ద కాళ్లతో పెడల్స్‌ను పదేపదే నొక్కుతూ పనిచేయాలి. ఈ విధంగా గంటల తరబడి ఒకే తరహా కదలికలు కొనసాగడం వల్ల వేళ్లు, మణికట్టు, భుజాలు, మోకాళ్లు, పాదాలు, నడుము భాగాలపై ఒత్తిడి ఏర్పడుతుంది. ఒకే భంగిమలో ఎక్కువసేపు పనిచేయడం వల్ల కండరాల నొప్పులు, అలసట, కీళ్ల సమస్యలు రావచ్చు. వస్త్రం నాణ్యత కోసం కార్మికుడు చూపించే శ్రద్ధ వెనుక అతని శరీరం ఎంతగా శ్రమిస్తుందో గుర్తించాలి.

నేత పరిశ్రమకు అనుబంధంగా ఉన్న అద్దకం విభాగంలో పనిచేసే కార్మికుల పరిస్థితి కూడా ప్రత్యేకమైనది. నూలుకు కావలసిన రంగులు అద్దడం, రంగుల మిశ్రమాలను సిద్ధం చేయడం, రంగు సరిగ్గా పట్టిందో లేదో పరిశీలించడం వంటి పనులు జాగ్రత్తతో చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియలో ఉపయోగించే కొన్ని రసాయనాలు, రంగుల పొడులు, ఆవిరులు కార్మికుల ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. తగిన గాలి ప్రసరణ లేకపోతే శ్వాసకోశ ఇబ్బందులు కలగవచ్చు. చర్మంపై రసాయనాలు పడితే చికాకు, అలర్జీలు రావచ్చు. అందువల్ల చేతి తొడుగులు, మాస్కులు, తగిన రక్షణ దుస్తులు, పరిశుభ్రమైన పని వాతావరణం ఎంతో అవసరం. రంగులతో వస్త్రానికి అందం అద్దే వారి ఆరోగ్యానికి కూడా తగిన రక్షణ ఉండాలి.

సైజింగ్ పరిశ్రమలో నూలుకు అవసరమైన బలం, మన్నిక కల్పించేందుకు ప్రత్యేక ప్రక్రియలు నిర్వహిస్తారు. నూలుకు పూత వేయడం, దాన్ని ఆరబెట్టడం, తగిన విధంగా సిద్ధం చేయడం వంటి పనుల్లో కార్మికులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. యంత్రాల వేడి, ఆవిరి, తేమ, శబ్దం, పూతకు ఉపయోగించే పదార్థాల ప్రభావం పని వాతావరణాన్ని బట్టి మారుతూ ఉంటుంది. ఇక్కడ పనిచేసే వ్యక్తులు కూడా ఎక్కువసేపు నిలబడటం, యంత్రాలను పర్యవేక్షించడం, నూలు కదలికలను గమనించడం వంటి శారీరక శ్రమను ఎదుర్కొంటారు. ప్రతి దశలోనూ జాగ్రత్త అవసరం. నూలు మగ్గం వరకు చేరే ముందు దాని నాణ్యతను కాపాడే బాధ్యత ఈ విభాగంపై ఉంటుంది.

వార్పింగ్ విభాగంలో అనేక నూలు పోగులను ఒక నిర్దిష్ట క్రమంలో అమర్చి, అవసరమైన పొడవు, వెడల్పు ప్రకారం సిద్ధం చేస్తారు. వందలాది దారాలను ఒకేసారి గమనిస్తూ వాటి మధ్య తేడాలు రాకుండా చూసుకోవాలి. దారాలు చిక్కుకుపోకుండా, తెగిపోకుండా నిరంతరం పరిశీలించాలి. ఈ పనిలో కంటి ఏకాగ్రతతోపాటు చేతుల చురుకుదనం కూడా అవసరం. బీమ్‌ల తయారీలో నూలును పెద్ద రోలర్లపై క్రమబద్ధంగా చుట్టడం, అమరికను సరిచూడడం వంటి పనులు ఉంటాయి. భారీ బీమ్‌లను తరలించే సందర్భాల్లో శారీరక శ్రమతోపాటు భద్రతా జాగ్రత్తలు కూడా అవసరమవుతాయి. కోన్‌ల తయారీలో నూలును చిన్న చిన్న కోన్‌లపై చుట్టే యంత్రాలు నిరంతరం పనిచేస్తుంటాయి. అక్కడ కూడా యంత్రాల శబ్దం, నూలు ధూళి, దారాల అమరికను పరిశీలించే ఏకాగ్రత కార్మికుల రోజువారీ పనిలో భాగమవుతాయి.

ఈ విధంగా వస్త్ర పరిశ్రమకు అనుబంధంగా ఉన్న ప్రతి విభాగంలోనూ కార్మికులు తమ పనికి తగిన శారీరక, మానసిక శ్రమను వెచ్చిస్తుంటారు. అయితే అన్ని విభాగాల్లోనూ ఒకే రకమైన సమస్యలు ఉండవు. మగ్గం వద్ద కంటిచూపు, శబ్దం, చేతులు, కాళ్ల కదలికలు ప్రధానమైనవైతే, అద్దకం విభాగంలో రసాయనాల వినియోగం, సైజింగ్‌లో వేడి, తేమ, వార్పింగ్‌లో దారాల అమరిక, బీమ్‌ల తయారీలో బరువులు, కోన్‌ల తయారీలో యంత్రాల నిరంతర కదలికలు ప్రత్యేకమైన సవాళ్లుగా ఉంటాయి. పని స్వభావం మారినా కార్మికుల ఆరోగ్య పరిరక్షణ అవసరం మాత్రం అన్ని విభాగాలకు వర్తిస్తుంది.

గాలిలో కలిసే నూలు ధూళి కూడా వస్త్ర పరిశ్రమలోని అనేక విభాగాల్లో కనిపించే సమస్య. నూలు సిద్ధీకరణ, చుట్టడం, నేత ప్రక్రియల్లో సూక్ష్మ రేణువులు గాలిలో వ్యాపించవచ్చు. అవి ముక్కు, నోటి ద్వారా శరీరంలోకి వెళ్లే అవకాశం ఉంటుంది. ఎక్కువకాలం ధూళితో కూడిన వాతావరణంలో పనిచేస్తే దగ్గు, తుమ్ములు, గొంతులో ఇబ్బంది, శ్వాస తీసుకోవడంలో అసౌకర్యం వంటి సమస్యలు తలెత్తవచ్చు. పత్తి ధూళికి దీర్ఘకాలం గురికావడం వల్ల కొన్ని ప్రత్యేకమైన శ్వాసకోశ వ్యాధులు కూడా వచ్చే ప్రమాదం ఉంది. అందువల్ల పరిశ్రమల్లో గాలి ప్రసరణ, ధూళిని తొలగించే ఏర్పాట్లు, అవసరమైన రక్షణ పరికరాల వినియోగం తప్పనిసరి కావాలి.

భారతదేశంతోపాటు బంగ్లాదేశ్, చైనా, పాకిస్థాన్, టర్కీ వంటి దేశాల్లో కూడా వస్త్ర తయారీ రంగం లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తోంది. యంత్ర సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ ఉత్పత్తి వేగం పెరుగుతోంది. అయినప్పటికీ కార్మికుల శారీరక పరిమితులు మారడం లేదు. యంత్రాల సామర్థ్యాన్ని పెంచే క్రమంలో వాటిని నిర్వహించే మనుషుల ఆరోగ్యాన్ని విస్మరించకూడదు. అంతర్జాతీయంగా కూడా కార్మికుల భద్రత, పని ప్రదేశాల్లో శబ్ద నియంత్రణ, గాలి నాణ్యత, రసాయనాల సురక్షిత వినియోగం, ఆరోగ్య పరీక్షలపై ప్రత్యేక దృష్టి పెరుగుతోంది. మన పరిశ్రమల్లోనూ ఇటువంటి జాగ్రత్తలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం పరిశ్రమల్లో సరైన వెలుతురు, గాలి ప్రసరణ, పరిశుభ్రత, శబ్ద నియంత్రణ వంటి సౌకర్యాలు కల్పించాలి. అద్దకం విభాగంలో రసాయనాల వినియోగానికి తగిన రక్షణ పద్ధతులు పాటించాలి. నూలు ధూళి ఎక్కువగా ఉండే చోట దాన్ని నియంత్రించే పరికరాలు ఏర్పాటు చేయాలి. పని మధ్యలో తగిన విరామాలు, కంటి పరీక్షలు, వినికిడి పరీక్షలు, శ్వాసకోశ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి. యంత్రాల నిర్వహణ సక్రమంగా ఉండటం వల్ల అనవసరమైన శబ్దం, కంపనాలు తగ్గుతాయి. కార్మికులకు భద్రతపై అవగాహన కల్పించడంతోపాటు అవసరమైన రక్షణ పరికరాలు అందుబాటులో ఉంచాలి. ఇవి అదనపు ఖర్చులుగా కాకుండా ఆరోగ్యకరమైన పరిశ్రమ నిర్మాణానికి చేసే పెట్టుబడిగా చూడాలి.

వస్త్ర పరిశ్రమ అనేది కేవలం ఉత్పత్తి, వ్యాపారం, లాభాల వ్యవహారం మాత్రమే కాదు. అనేక కుటుంబాల జీవనాధారం, తరతరాలుగా వస్తున్న నైపుణ్యానికి ప్రతిరూపం. ఒక చీరను కొనుగోలు చేసేటప్పుడు దాని రంగు, అంచు, నాణ్యత, ధరను పరిశీలించినట్లే దాన్ని తయారు చేసిన కార్మికుల శ్రమను కూడా గుర్తించాలి. మగ్గం మీద పనిచేసే నేత కార్మికుడి నుంచి అద్దకం చేసే వ్యక్తి వరకు, సైజింగ్ కార్మికుడి నుంచి వార్పింగ్, బీమ్‌లు, కోన్‌ల తయారీలో పనిచేసే వారి వరకు ప్రతి ఒక్కరి కృషి ఆ వస్త్రంలో భాగమై ఉంటుంది. ఒక విభాగం కష్టం కనిపించకపోయినా మరో విభాగం పనితోనే వస్త్రం ముందుకు సాగుతుంది.

దారాలను కలిపి వస్త్రాన్ని తయారు చేసే పరిశ్రమలో పనిచేసే మనుషుల జీవితాల్లోనూ ఆరోగ్యం, భద్రత, గౌరవం అనే అంశాలు విడదీయరానివిగా ఉండాలి. కార్మికుడి చేతులకు పని కల్పించడం ఎంత ముఖ్యమో, ఆ చేతులు ఆరోగ్యంగా ఉండేలా చూడడం కూడా అంతే ముఖ్యం. అతని కంటి చూపు, వినికిడి, శ్వాస, శారీరక సామర్థ్యం కాపాడబడాలి. వస్త్రం అందంగా ఉండాలని కోరుకునే మనం, ఆ వస్త్రాన్ని తయారు చేసే మనిషి జీవితం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని కోరుకోవాలి. మగ్గం శబ్దం వినిపిస్తున్న ప్రతి పరిశ్రమలోనూ కార్మికుడి ఆరోగ్యంపై శ్రద్ధ వినిపించాలి. దారాలతో వస్త్రాన్ని అల్లే ఆ చేతులకు భద్రతను, గౌరవాన్ని అందించినప్పుడే మనం ధరించే వస్త్రానికి నిజమైన విలువ చేకూరుతుంది.



చిటికెన కిరణ్ కుమార్
ప్రముఖ సాహితీవేత్త,
విమర్శకులు
ఐ బి ఆర్ ఎఫ్ సభ్యులు
సెల్: 9490841284

గౌడ సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తాం



- లింగం గారి రాజా గౌడ్ ప్యానల్‌కు విజయం..
గెలిచిన డైరెక్టర్లకు అభినందనలు

గజ్వేల్ నవంబర్ 21, (నేటి తరం)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని స్థానిక ఎల్లమ్మ దేవాలయ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన గౌడ సంఘం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల అనంతరం ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో ఓట్ల లెక్కింపు చేపట్టగా, రెండు ప్యానళ్ల నుంచి పలువురు అభ్యర్థులు విజయం సాధించారు. లింగం గారి



రాజా గౌడ్ ప్యానల్‌లో విజయం సాధించిన వారు లింగం గారి రాజా గౌడ్, అంకుల్ గారి ఉపేందర్ గౌడ్, గచ్చు భాయ్ వెంకటేష్ గౌడ్, పుర్ర నరసింహులు గౌడ్, సంగీతం అశోక్ గౌడ్ విజయం సాధించారు. పంజాల గణేష్ గౌడ్ ప్యానల్‌లో విజయం సాధించిన వారు జంగం వెంకట్ గౌడ్, జంగం శ్రీనివాస్ గౌడ్, పంజాల గణేష్ గౌడ్, బాలయ్య గారి స్వామి గౌడ్ గెలుపొందారు.

ఈ సందర్భంగా లింగం గారి రాజా గౌడ్ మాట్లాడుతూ తమ ప్యానల్‌లో విజయం సాధించిన డైరెక్టర్లందరికీ అభినందనలు తెలిపారు. తమపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన గౌడ



సంఘం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన డైరెక్టర్ల సహకారంతో గౌడ సంఘాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని, అందరినీ కలుపుకొని ఐక్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు.

గీత కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని, తమపై నమ్మకం ఉంచి విజయం అందించిన గౌడ సంఘం సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, సభ్యులు, ఎన్నికల అధికారి పి. రవి, ప్రొసీడింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, పోలింగ్ అధికారి యకుబుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీఠం వేయాలి.. ముదిరాజుల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు పుల్కరం.సైదులు

- మత్స్యకారులకు వెంటనే పెన్షన్ మంజూరు చేయాలి.. ముదిరాజుల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు పులకరం సైదులు



మునుగోడు నవంబర్ 21. నేటితరం..

ముదిరాజుల సంఘం సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీఠం వెయ్యాలని ముదిరాజుల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు పులకరం. సైదులు అన్నారు శనివారం మండల పరిధిలోని ఇప్పర్తి గ్రామంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ఆయన జెండా ఆవిష్కరించి సైదులు మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేయాలని.50 సంవత్సరాలు నిండిన మత్స్యకారుడికి పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మత్స్యకారుల కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఆడపు వెంకటేష్. ఆడపు అనిల్. తోటి రామకృష్ణ. పులకరం బాలకృష్ణ. జుట్టు అనిల. పులకరం కిరణ్. శ్రీరాములు గిరి. ఆడపు శివ. ఆడ ప్రశాంత్. శ్రీకాంత్. తదితరులు పాల్గొన్నారు

ట్రినిటీలో కొలువుల జాతర.. తరలివచ్చిన వెయ్యి మంది యువత

- 45 ప్రముఖ కంపెనీల ప్రతినిధులచే ముఖాముఖి ఇంటర్వ్యూలు
- నేటి చిన్న ఉద్యోగమే రేపటి గొప్ప భవిష్యత్తుకు పునాది: -మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, నవంబర్ 21: (నేటి తరం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి బాటలు వేస్తూ పట్టణంలోని ప్రగతినగర్ ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మెగా జాబ్ మేళా సందడిగా సాగింది. విద్యాసంస్థల వ్యవస్థాపకులు, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో, చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ మేళాకు యువత నుండి విశేష స్పందన లభించింది. సాఫ్ట్‌వేర్, ఫార్మా, ఫైనాన్స్, మేనేజ్‌మెంట్ తదితర రంగాలకు చెందిన 45 ప్రముఖ సంస్థలు ఈ ప్రక్రియలో భాగస్వాములయ్యాయి. పదో తరగతి నుండి డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ అర్హతలు కలిగిన



సుమారు వెయ్యి మందికి పైగా అభ్యర్థులు ఉత్సాహంగా హాజరై తమ ప్రతిభ మేరకు ఇంటర్వ్యూలు ఎదుర్కొన్నారు.

ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, పెద్దపల్లి ప్రాంతంలో ఏ యువతీ యువకుడికి ఉద్యోగం లభించినా తమ కుటుంబ సభ్యుడికి వచ్చినంత సంతోషంగా భావిస్తామని పేర్కొన్నారు. ప్రారంభంలో చిన్న ఉద్యోగం వచ్చిందని నిరాశ చెందకుండా అందివచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని, నేటి చిన్న కొలువే రేపటి ఉన్నత భవిష్యత్తుకు బలమైన పునాదిగా



మారుతుందని దిశానిర్దేశం చేశారు. నాణ్యమైన విద్యతో పాటు స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ వూట్ల అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్, ఎస్ఆర్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ సమ్మయ్య, ఏవో సురేష్ రాజిరెడ్డి, అధ్యాపకులు, వివిధ కంపెనీల హెచ్ఆర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

14వ డివిజన్ కొత్తగూడెంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

(నేటి తరం) ఖమ్మంజిల్లా బ్యూరోనవంబర్22//

:ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం మరియు తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఖమ్మం నగరంలోని 14వ డివిజన్, కొత్తగూడెంలో స్థానిక సిపిఐ కొత్తగూడెం శాఖ కార్యాలయంవద్దమత్స్యకారులుతెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ కార్యాలయంలో సభ నిర్వహించారు.సభకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు, కుల పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు, గౌరవ అధ్యక్షులు పగడాల మల్లేష్, మాజీ కార్పొరేటర్ కొప్పెర ఉపేందర్ మాట్లాడుతూ, మత్స్యకారుల సంక్షేమానికి మరియు తెలంగాణ ముదిరాజ్ సమాజం యొక్క హక్కుల సాధనకు ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంతో ముందుకు సాగాలని



పిలుపునిచ్చారు. మత్స్యకార కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం మరిన్ని చేయూత నివ్వాలని, కులవృత్తులను కాపాడుకుంటూనే యువత విద్యా, ఉద్యోగ రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

?ఈకార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు లింగనబోయిన లక్ష్మణ్, ఉపాధ్యక్షులు పగడాల అనంతరాములు, ఉద్యోగ సంఘాల అధ్యక్షులు అక్కి కోటయ్య, కార్యదర్శులు నర్రా శ్రీను, చింతల వెంకన్న, యూత్ అధ్యక్షులు పొన్నెబోయిన సాయి, జిల్లా నాయకులు తిప్పట్ల నర్సింహారావు, యూత్ జిల్లా నాయకులు



లింగనబోయిన సతీష్, తవడబోయిన కృష్ణ, వెంగంపల్లి సురేష్,అరిగె నాగేశ్వరరావు, కుడితి సురేష్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ బోనకల్ మండలం అధ్యక్షులు రెడ్డెబోయిన ఉర్ధండు, మత్స్యశాఖ కార్యదర్శి పోతల నర్సింహారావు, మత్స్యశాఖ అధ్యక్షులు మద్దరబోయిన అప్పారావు, కొత్తగూడెం తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బుడిగె వెంకన్న, కార్యదర్శి రావుల సంజీవరావు, పోతురాజు వెంకటేశ్వర్లు, మాకనబోయిన నాగేశ్వరరావు, పగడాల వెంకటేశ్వర్లు, తుపాకుల శ్రీకాంత్, లక్కా వీరయ్య, బడెగ ఉపెందర్, దుస్స శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

- బిఎస్పీ డిమాండ్



గజ్వేల్ నవంబర్ 21, (నేటి తరం)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్‌లో నెలకొన్న కనీస వసతుల కొరతను వెంటనే పరిష్కరించాలని బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పీ) డిమాండ్ చేసింది. శనివారం అసెంబ్లీ అధ్యక్షులు కొమ్ము చంద్రం ఆధ్వర్యంలో నాయకులు క్యాంపస్‌ను సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల క్రితం నిర్మించిన వాటర్ సంపును శుభ్రం చేయకపోవడం, మూతలు లేక వ్యర్థాలు పడటంతో కలుషిత నీరు వస్తోంది. ఈ నీటి వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురవుతుండటంతో, విద్యార్థుల సంఖ్య 1200 నుండి 400 కు పడిపోయిందని జిల్లా ప్రధాన కార్యదర్శి కొండనోళ్ల నరేష్ ఆవేదన వ్యక్తం చేశారు. వంటశాల భవనానికి రూ. 67 లక్షలు మంజూరైనా పనులు ప్రారంభం కాకపోవడంతో విద్యార్థులు ఆరుబయట దుమ్ములో భోజనం చేయాల్సి వస్తోందని, అలాగే పురుగుల బియ్యాన్ని శుద్ధి చేసి వాడాల్సిన దుస్థితి ఉందని అసెంబ్లీ ఇంచార్జి కెత్తోజి వినోద్ చారి విమర్శించారు,పాఠశాలల్లో పనిచేస్తున్న స్వామెంజర్లకు 11 నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను



వెంటనే విడుదల చేయాలని అధ్యక్షులు కొమ్ము చంద్రం డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని బిఎస్పీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు క్యాసారం శ్రీకాంత్, బీవీఎఫ్ కన్వీనర్ నాగరాజు, మండల అధ్యక్షులు సుధాకర్, స్వామి, ప్రసాద్, గంగారం తదితరులు పాల్గొన్నారు.

వాటర్ వాల్ లీకేజీతో రోడ్డుపై వృథాగా పారుతున్న తాగునీరు!

(నేటి తరం) జోగులాంబ గద్వాల జిల్లా బ్యూరో నవంబర్22//:

జోగులాంబ గద్వాల జిల్లా, గద్వాల పట్టణంలోని ధరూర్‌మెట్టు 10వ వార్డులో రోడ్డు పక్కన ఉన్న వాటర్ వాల్ పైపు లీకేజీ కావడంతో తాగునీరు కాలువలా రోడ్డుపై పారుతూ వృథా అవుతోంది. లీకేజీని గుర్తించినప్పటికీ మరమ్మతులు చేపట్టకపోవడంతో నీరు వృథాగా పోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి వృథాను అరికట్టాలని ప్రభుత్వం ప్రజలకు అవగాహన కల్పిస్తున్న తరుణంలో, మరోవైపు తాగునీటి పైపుల లీకేజీలను సకాలంలో అరికట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు సూచిస్తున్నారు.అంతేకాకుండా, వాటర్ వాల్ వద్ద నీరు నిలిచిపోవడం వల్ల కలుషితమయ్యే ప్రమాదం ఉందని, ఆ నీరు తాగునీటి పైపుల వ్యవస్థలోకి చేరితే ప్రజారోగ్యానికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వితంతు పింఛన్ కోసం రూ.10 వేల లంచం.. ఏసీబీ వలలో పంచాయతీ కార్యదర్శి!

(నేటి తరం)('కరీంనగర్' జిల్లా బ్యూరో నవంబర్22//



:మానకొండూర్ మండలం లక్ష్మీపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి లావుడ్య చవన్ లాల్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.

వితంతు పింఛన్ మంజూరు చేయడానికి ఓ వ్యక్తిని రూ.10,000 లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ కరీంనగర్ రేంజ్ అధికారులు పక్కా ప్రణాళికతో ట్రాప్ చేసి కార్యదర్శిని పట్టుకున్నారు.

పెళ్లింట తీరని విషాదం.. రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి!

పెళ్లి జరిగిన రెండో రోజే ఘోర ప్రమాదం.. పెళ్లికొడుకు క్షేమం.. పెళ్లికూతురికి తీవ్ర గాయాలు



(నేటి తరం)బాపట్ల జిల్లా బ్యూరో నవంబర్22//: పెళ్లి వేడుకతో ఆనందంగా కళకళలాడిన ఆ ఇంట్లో ఒక్కసారిగా విషాదం అలుముకుంది. వివాహం జరిగిన రెండో రోజే జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఒక కుటుంబంలో తీరని శోకాన్ని మిగిల్చింది.బాపట్లజిల్లా'నరాలశెట్టివారిపాలెంకు చెందిన జంపాల వెంకట్రావు, సుజాత దంపతులు ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. వీరితో పాటు కారు డ్రైవర్ ప్రవీణ్, మరో మహిళ కూడా మృత్యువాత పడినట్లు సమాచారం.ఈ నెల 18న బాపట్లలోని కమ్మ కళ్యాణ మండపంలో జంపాల కుటుంబంలో శ్రీతేజ వివాహ వేడుక ఘనంగా జరిగింది. కొత్త జీవితంలోకి అడుగుపెట్టిన ఆ జంట ఆనందం ఎంతోకాలం నిలవకముందే ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది.ప్రమాదంలో పెళ్లికొడుకు శ్రీతేజ క్షేమంగా బయటపడగా, పెళ్లికూతురు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం.ఒకే ప్రమాదంలో నలుగురు మృతి చెందడంతో నరాలశెట్టివారిపాలెంలో విషాదఛాయలు అలుముకున్నాయి. నిన్నటివరకు పెళ్లి సందడితో మారుమోగిన ఇంట్లో నేడు కన్నీటి రోదనలు మిన్నంటాయి.

టిప్పర్ రూపంలో మృత్యువు.. ఇద్దరు మహిళా టీచర్లు స్పాట్‌డెడ్..





(నేటి తరం) సూర్యాపేట జిల్లా బ్యూరో నవంబర్22//: సూర్యాపేట జిల్లా బీబీగూడెం సమీపంలో ఘోర ప్రమాదం స్కూటీపై వెళ్తున్న ఇద్దరు మహిళలను ఢీకొట్టిన టిప్పర్ లారీ టిప్పర్ ఢీకొనడంతో అక్కడికక్కడే ఇద్దరూ మృతి మృతులు చివ్వేంల మినీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రజిత, టీచర్ రమ్య విధులు ముగించుకుని వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు సమాచారం ఒకే పాఠశాలకు చెందిన ఇద్దరు మహిళా ఉద్యోగులు మృత్యువాత ఇద్దరి మృతితో గురుకుల పాఠశాలలో విషాదఛాయలు

కామ్రేడ్ పగిడిపల్లి సర్వయ్య ఆశయాలను కొనసాగిస్తాం!

సంతాప సభలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి సి.వై. పుల్లయ్య



(నేటి తరం)న్యూస్' కామేపల్లి మండలం'ప్రతినిధి నవంబర్22//: కొత్త లింగాల గ్రామంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ కామేపల్లి--కారేపల్లి సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ఎన్.వి. రాకేష్ అధ్యక్షతన కామ్రేడ్ పగిడిపల్లి సర్వయ్య సంతాప సభ నిర్వహించారు.తొలుత సర్వయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా సి.వై. పుల్లయ్య మాట్లాడుతూ.. సర్వయ్య జీవితాంతం కమ్యూనిస్టు సిద్ధాంతాల పట్ల నిబద్ధతతో, ఎర్రజెండా పట్ల అచంచల విశ్వాసంతో పనిచేశారని, గ్రామస్థాయిలో పార్టీ నిర్మాణానికి, ప్రజా ఉద్యమాలకు విశేషంగా కృషి చేశారని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు:

ఖమ్మం జిల్లా కార్యదర్శి సి.వై. పుల్లయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అవుల అశోక్, శివలింగం, ఎస్.కె. లాల్‌మియా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జటోత్ కృష్ణ, ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి. ఝాన్సీ, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు ఎడ్లపల్లి ఉపేందర్, కెలోతు లక్ష్మణ్, మండల నాయకులు వడ్డె వెంకటేశ్వర్లు, ధారావత్ శక్రు, జారుకుల రామ్‌సింగ్, వీరయ్య, రాజేష్,తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.అమరుడు కామ్రేడ్ పగిడిపల్లి సర్వయ్యకు విప్లవ జోహార్లు! లాల్ సలాం కామ్రేడ్!

చివరి శ్వాస వరకూ దేశానికి అంకితం

పర్వత మార్గాల్లో గాలి తీవ్రంగా వీస్తున్నా, మంచు విరుచుకుపడుతున్నా, ఆయుధాలు తక్కువగా ఉన్నా సైనికులు తమ స్థానాన్ని వదిలిపెట్టలేదు. వారి కళ్లలో భయం కాదు, దేశాన్ని కాపాడాలనే పట్టుదల మాత్రమే ఉంది. తమ సహచరులు ఒక్కొక్కరిగా పడిపోతున్నా, తమ నాయకుడు గాయపడినా, వారి ధైర్యం ఒక్క క్షణం కూడా తగ్గలేదు. ఆ అద్భుత పోరాటం జరిగింది లడఖ్‌లోని రేజాంగ్ లా ప్రాంతంలో. అక్కడ వీరమరణం పొందిన సైనికుల గుర్తింపుగా నవంబర్ 18న రేజాంగ్ లా వీరుల స్మృతి దినం నిర్వహించబడుతుంది.

రేజాంగ్ లా అంటే లడఖీ భాషలో ఒక పర్వత మార్గం అని అర్థం. ఈ ప్రాంతం చుషుల్ ప్రాంతానికి సమీపంలో ఉంది. చుషుల్ విమానాశ్రయాన్ని, లే--చుషుల్ రహదారి మార్గాన్ని రక్షించడంలో ఈ ప్రాంతానికి ప్రత్యేక వ్యూహాత్మక ప్రాముఖ్యత ఉంది. అందుకే 1962 భారత--చైనా యుద్ధ సమయంలో ఈ ప్రాంతం అత్యంత కీలకమైన రక్షణ కేంద్రంగా మారింది.

ఆ సమయంలో 13 కుమావోన్ రెజిమెంట్‌కు చెందిన 'సి' కంపెనీని మేజర్ శైతాన్ సింగ్ నాయకత్వం వహించారు. వారికి అందుబాటులో ఉన్న ఆయుధాలు, మందుగుండు, సరిపడా రక్షణ సదుపాయాలు లేవు. అయినా సైనికులు రాతి ముక్కలతో కవచాలు నిర్మించి, శీతల వాతావరణాన్ని తట్టుకుంటూ తమ స్థానాలను ఏర్పాటు చేశారు. వారి లక్ష్యం ఒకటే --- దేశ సరిహద్దును కాపాడటం.

ఉదయం సమయంలో చైనా సైన్యం భారీ ఫిరంగులు, మోర్టార్లు, తుపాకుల కాల్పులతో రేజాంగ్ లా స్థానాలపై దాడి చేసింది. వారి సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. అయినా భారత సైనికులు ఒక్క అడుగు వెనక్కి తగ్గలేదు. వరుసగా వచ్చిన దాడులను ఎదుర్కొని, తమ స్థానాలను కాపాడుకున్నారు. ఈ పోరాటం సుమారు ఐదు గంటల పాటు కొనసాగింది.

మేజర్ శైతాన్ సింగ్ తన సైనికుల మధ్యలో నిలిచి, వారికి ధైర్యం చెప్పారు. గాయాలు పడినా ఆయన ఒక స్థానం నుండి మరో స్థానానికి వెళ్లి, రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేశారు. తన ప్రాణానికి ప్రమాదం ఉన్నా సైనికుల మనస్సుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. ఆయన నాయకత్వం వల్ల సైనికులు మరింత పట్టుదలతో పోరాడారు.

యుద్ధంలో మేజర్ శైతాన్ సింగ్ తీవ్రంగా గాయపడ్డారు. అయినా ఆయన తన సైనికులను రక్షించడానికి తన ప్రాణాన్ని లెక్కించలేదు. తనను తమ తోడ్పాటుతో వెనక్కి తీసుకెళ్లాలని సైనికులు ప్రయత్నించారు. కానీ భారీ కాల్పుల మధ్య అది సాధ్యం కాలేదు. ఆయన తన సైనికులకు తనను వదిలేయమని ఆదేశించి, దేశ రక్షణకు అంకితమయ్యారు.

ఈ యుద్ధంలో సుమారు 112 మంది సైనికులు వీరమరణం పొందారు. కేవలం 14 మంది మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. అయినా వారి పోరాటం వ్యర్థం కాలేదు. చైనా సైన్యానికి భారీ నష్టం జరిగింది. రేజాంగ్ లా యుద్ధం ప్రపంచ సైనిక చరిత్రలోనే అరుదైన ధైర్యానికి ఉదాహరణగా నిలిచింది. మేజర్ శైతాన్ సింగ్‌కు ఆయన అసమాన సాహసానికి, నాయకత్వానికి గుర్తింపుగా మరణానంతరం పరమవీర చక్రం లభించింది. ఇది భారత సైన్యంలో అత్యున్నత శౌర్య పురస్కారం. ఆయన త్యాగం కేవలం ఒక వ్యక్తి కథ కాదు; అది దేశభక్తికి, సైనిక విధేయతకు నిలిచిన చిరస్మరణీయ చిహ్నం.

రేజాంగ్ లా వీరుల స్మృతిని నిలిపేందుకు చుషుల్ ప్రాంతంలో ఒక స్మారక కేంద్రం నిర్మించబడింది. దీన్ని 1963లో ఏర్పాటు చేశారు. తర్వాత కాలంలో దీనిని విస్తరించి, మ్యూజియం, ప్రదర్శన కేంద్రం, వివిధ సౌకర్యాలతో మెరుగుపరిచారు. ఈ స్మారకం సైనికుల త్యాగానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తుంది.

ప్రతి సంవత్సరం నవంబర్ 18న ఇక్కడ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. సైనిక అధికారులు, పదవీ విరమించిన సైనికులు, వీర విధవలు, స్థానిక ప్రజలు కలిసి వీరులకు నివాళులు అర్పిస్తారు. పాఠశాల విద్యార్థులు చిత్రలేఖన పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు, చిత్ర ప్రదర్శనల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమాల ద్వారా తరం తరంగా వీరుల స్మృతి నిలిచిపోతుంది.

రేజాంగ్ లా కథ మనకు ఒక ముఖ్యమైన పాఠం నేర్పిస్తుంది. దేశ రక్షణ కేవలం సైనికుల బాధ్యత మాత్రమే కాదు. ప్రతి పౌరుడు దేశాన్ని గౌరవించడం, దేశ సమగ్రతను కాపాడటం, సైనికుల త్యాగాన్ని గుర్తుంచుకోవడం అనేవి మన కర్తవ్యాలు. ఈ వీరుల జీవితాలు మనకు ధైర్యం, త్యాగం, సేవా భావన ఎలా ఉండాలో నేర్పిస్తాయి. మంచు పర్వతాల్లో నిలిచిన ఆ వీరుల స్మృతి కాలాన్ని అధిగమించి నిలిచిపోతుంది. వారి రక్తంతో రాసిన దేశభక్తి గాథ తరం నుండి తరానికి ప్రేరణగా మారుతుంది. రేజాంగ్ లా వీరులు తమ ప్రాణాలతో దేశానికి ఒక అమరచిహ్నాన్ని ఏర్పాటు చేశారు. వారి త్యాగాన్ని గుర్తుంచుకోవడమే మన విధేయతకు నిజమైన రూపం. వారి ధైర్యం మన హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతుంది.



చిటికెన కిరణ్ కుమార్
ప్రముఖ సాహితీవేత్త, విమర్శకులు
ఐ బి ఆర్ ఎఫ్ సభ్యులు
సెల్: 9490841284

రెండు టాటా ఏసీ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 19 గోవుల పట్టివేత

ది. 21.11.2026 నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ఖమ్మం...

- నలుగురు నిందితుల అరెస్ట్.. ఆరుగురిపై కేసు నమోదు
- నేలకొండపల్లి ఎస్సై శ్రీనివాస్ రెడ్డి..



(నేటి తరం) నేలకొండపల్లి మండలంప్రతినిధినవంబర్22//: నేలకొండపల్లి మండలం పైనంపల్లి టోల్ ప్లాజా వద్ద శనివారం ఉదయం పోలీసులు నిర్వహించిన వాహనాల తనిఖీల్లో రెండు టాటా ఏసీఈ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 19 గోవులను నేలకొండపల్లి ఎస్సై శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పట్టుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనకాపల్లి జిల్లా అక్కపల్లి నుంచి హైదరాబాద్‌కు గోవులను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించినట్లు ఎస్సై తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఆరుగురు నిందితులపై కేసు నమోదు చేయగా, వారిలో నలుగురిని అరెస్టు



చేసినట్లు ఎస్సై వెల్లడించారు. పశువులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ గోశాల కు తరలించినట్లు పేర్కొన్నారు.

కేసులో నిందితుల వివరాలు
కళా శివ (అనకాపల్లి జిల్లా అక్కపల్లి)
జింజల వెంకటరమణ (అనకాపల్లి జిల్లా అక్కపల్లి)
కోన సింహాద్రి (అనకాపల్లి జిల్లా అక్కపల్లి)
కొర్ర ప్రసాద్ (బుచ్చిరాజుపేట ఏ.పి)
ఎర్ర వెంకట శివ (అనకాపల్లి జిల్లా అక్కపల్లి)
దెక్కారపు రమేష్ (బుచ్చిరాజుపేట ఏ.పి)

దీక్షాదివస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి...

- తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చారిత్రాత్మకం...
- నవంబర్ 29న,అలుగునూరులో భారీ బహిరంగ సభ...
- భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు, కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు



(నేటి తరం) 'సిద్దిపేట జిల్లా బ్యూరో నవంబర్22//: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్' నియోజకవర్గం కోహెడ మండలం నవంబర్ 29న, కరీంనగర్ జిల్లా అలుగునూరులో నిర్వహించనున్న కేసీఆర్ దీక్షా దివస్ భారీ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు (బీ ఆర్ ఏస్), కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు పిలుపునిచ్చారు.శనివారం రోజు వారు మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అద్భుతమైన అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. సాగునీరు, తాగునీరు, వ్యవసాయం, విద్యుత్, విద్య, వైద్య రంగాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణకు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాయని తెలిపారు. మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టు, రైతుబంధు, గురుకుల విద్యాసంస్థల వంటి కార్యక్రమాలు కేసీఆర్ దూరదృష్టికి నిదర్శనమన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ విమర్శలకే పరిమితమై రైతులకు సాగునీరు అందించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని రాజు విమర్శించారు. కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద మోటార్లను వెంటనే ప్రారంభించి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని, ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గ్రామగ్రామాన వివరించాల్సిన అవసరం ఉందన్నారు.

నవంబర్ 29న, అలుగునూరులో నిర్వహించనున్న దీక్షా దివస్ బహిరంగ సభ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని మరోసారి చాటిచెప్పే విధంగా ఉండాలని రాజు పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్ళాలని అన్నారు. సభ విజయవంతానికి ప్రతి నాయకుడు బాధ్యత తీసుకోవాలని, అందరూ కలిసికట్టుగా పనిచేసి హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి భారీ జనసమీకరణ చేయాలని

కేసుల'దర్యాప్తు'నుంచి'న్యాయస్థానాల్లో విచారణ

- పూర్తయ్యే'వరకు'సమర్థవంతమైన పర్యవేక్షణ: అడిషనల్ డీసీపీ రామానుజం
- ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రాసిక్యూషన్ రివ్యూ కమిటీ (డపార్క్) సమావేశం



(నేటి తరం) ఖమ్మంజిల్లా బ్యూరో నవంబర్22//: కేసుల దర్యాప్తు నుంచి న్యాయస్థానాల్లో విచారణ పూర్తయ్యే వరకు సమర్థవంతమైన పర్యవేక్షణ చేపట్టడం, సాక్ష్యాధారాల సమర్పణలో లోపాలను నివారించడం ద్వారా నిందితులకు శిక్షలు పడే శాతాన్ని గణనీయంగా పెంచడం డిస్ట్రిక్ట్ ప్రాసిక్యూషన్ రివ్యూ కమిటీ ప్రధాన లక్ష్యమని అడిషనల్ డీసీపీ రామానుజం అన్నారు.

ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు, అదనపు డీసీపీ రామానుజం అధ్యక్షతన అక్టోబర్ నెలకు సంబంధించిన ఉమ్మడి జిల్లా ప్రాసిక్యూషన్ రివ్యూ కమిటీ సమావేశం శనివారం కోర్టు మానిటరింగ్ సిస్టమ్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో అక్టోబర్ నెలలో నమోదైన గ్రేవ్ అక్విటల్ కేసులపై ప్రధానంగా సమీక్ష నిర్వహించారు. కేసుల్లో నిందితులు నిర్దోషులుగా విడుదల కావడానికి గల కారణాలు, దర్యాప్తులో జరిగిన లోపాలు, సాక్ష్యాధారాల సమర్పణ, సాక్షుల హాజరు తదితర అంశాలను కేసుల వారీగా క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల్లో గుర్తించిన లోపాలను సరిదిద్దుకుని, భవిష్యత్తులో ఇలాంటి లోపాలు పునరావృతం కాకుండా అవసరమైన నివారణ చర్యలు చేపట్టాలని అదనపు డీసీపీ అధికారులకు సూచించారు. దర్యాప్తు అధికారులు, కోర్టు డ్యూటీ ఆఫీసర్లు (సీడోస్), సెషన్స్ కోర్టు లైజన్ ఆఫీసర్లు సమన్వయంతో పనిచేస్తూ, కేసుల దర్యాప్తు నుంచి కోర్టు విచారణ వరకు ప్రతి అంశంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

అలాగే కోర్టు కేసుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, సాక్ష్యాధారాల సేకరణ, కేసు రికార్డుల నిర్వహణ, సాక్షుల హాజరు, చార్జ్‌షీట్ల నాణ్యత తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు.

సమావేశంలో డిప్యూటీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్. ఉపేందర్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ పివిడి లక్ష్మి, ఏ. ఫణి కుమార్, ఉమ్మడి జిల్లా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ పాల్గొన్నారు.

అయ్యప్ప శరణుఘోషతో ముందుకు సాగిన మహా పాదయాత్ర బృందం





సికింద్రాబాద్ నవంబర్ 21 (నేటి తరం)

అయ్యప్ప స్వామి భక్తి పారవశ్యంతో, భక్తిశ్రద్ధల నడుమ సికింద్రాబాద్ నుంచి శబరిమల అయ్యప్ప స్వామి దేవస్థానం వరకు మహా పాదయాత్ర ప్రారంభమైంది. అయ్యప్ప స్వామి భక్త బృందం ఆధ్వర్యంలో పర్న నవీన్ యాదవ్, ఆర్.ఎల్. నాయక్, శ్రీకాంత్ గురుస్వాముల నేతృత్వంలో ఈ మహా పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. సికింద్రాబాద్ గణేష్ దేవస్థానం నుంచి శబరిమలలోని శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానం వరకు చేపట్టిన ఈ పాదయాత్రలో 300 మందికి పైగా అయ్యప్ప స్వాములు పాల్గొనడం విశేషం. స్వాములు అయ్యప్ప నామస్మరణ చేస్తూ, భక్తి భావంతో, ఆధ్యాత్మిక ఉత్సాహంతో పాదయాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు అయ్యప్ప నామస్మరణతో మార్మోగాయి. స్వామియే శరణం అయ్యప్ప అంటూ భక్తులు చేసిన శరణుఘోషతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గురుస్వాముల మార్గదర్శకత్వంలో స్వాములు క్రమశిక్షణతో, భక్తి నియమాలను పాటిస్తూ శబరిమల యాత్రను ప్రారంభించారు. ఈ మహా పాదయాత్ర బృందంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్ సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు సికింద్రాబాద్ ఎస్సి ఎస్టి బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్, గురుస్వామి చింతకింది మల్లేష్,విజయ్ కుమార్. టీంకు, మధు, రవీంద్రనాథ్, వెంకటరమణ, అశ్విన్, పాకసాయి, తౌటం సతీష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

ఆర్.కె. పురం చెరువు పరిసరాల్లో పోలీసుల విస్తృత తనిఖీలు

అవాంఛనీయ సంఘటనల నివారణకు ముందస్తు చర్యలు



నేరేడ్‌మెట్ నవంబర్ 21 (నేటి తరం)

నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్.కె. పురం చెరువు పరిసర ప్రాంతాల్లో శనివారం సాయంత్రం పోలీసులు విస్తృతంగా పెట్రోలింగ్ నిర్వహించి తనిఖీలు చేపట్టారు.

21-11-2026న సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు నేరేడ్‌మెట్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్, స్పెషల్ పార్టీకి చెందిన సుమారు 30 మంది పోలీసులు ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాల ప్రజలతో మాట్లాడి, అనుమానాస్పద వ్యక్తులు లేదా ఏవైనా అవాంఛనీయ సంఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా చిల్డ్రన్ హోమ్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ సి ఎచ్ ప్రియాంక

నారాయణపేట జిల్లా నవంబర్ 21,(నేటి తరం)



అంతర్జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా కలెక్టర్ నారాయణపేటలోని చిల్డ్రన్ హోమ్‌ను సందర్శించారు.

ఈ సందర్భంగా చిల్డ్రన్ హోమ్‌లోని బాలికలు వివిధ క్రీడా పోటీలు నిర్వహించగా, వాటిలో ఉత్సాహంగా పాల్గొని విజేతలుగా నిలిచిన చిన్నారులకు జిల్లా కలెక్టర్ బహుమతులు అందజేసి అభినందించారు. అదేవిధంగా చిల్డ్రన్ హోమ్‌లోని చిన్నారులందరికీ కొత్త దుస్తులను బహూకరించి, వారిలో ఆనందోత్సాహాలను నింపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిన్నారులతో ఆప్యాయంగా మాట్లాడి,వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. పిల్లలు విద్యతో పాటు క్రీడలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొంటూ తమ ప్రతిభను పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎల్.రాజేందర్ గౌడ్,డి . పి.ఆర్.ఓ.రషీద్ డీసీపీఓ కరిష్మా, తిరుపతయ్య, చిల్డ్రన్ హోమ్ సూపరింటెండెంట్ శివలీల,శ్వేత మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యంతో చికిత్స పొందుతున్న గోవిందు మొగిలిని పరామర్శించిన భూక్య జంపన్న

వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు



ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 21 (నేటి తరం)

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం కేశవాపూర్ గ్రామ ఉపసర్పంచ్ గోవింద్ రాజ్ కుమార్ తండ్రి గోవిందు మొగిలి అనారోగ్యంతో హనుమకొండలోని జనతా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకుడు భూక్య జంపన్న ఆసుపత్రికి చేరుకుని మొగిలిని పరామర్శించారు.

ఈ సందర్భంగా వైద్యులను కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.

ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు అండగా నిలవడం, కష్టాల్లో ఉన్న కుటుంబాలకు భరోసా కల్పించడం తన బాధ్యతగా భావిస్తూ భూక్య జంపన్న పరామర్శలకు వెళ్తున్నారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. కష్టకాలంలో అందించే ఆత్మీయ పలకరింపు, భరోసా బాధిత కుటుంబాలకు ధైర్యాన్నిస్తాయని తెలిపారు.

తేజస్వి కార్తీక వివాహ వేడుకల్లో పాల్గొన్న చిన్ననాటి స్నేహితులు



సికింద్రాబాద్ నవంబర్ 21 (నేటి తరం)

పాటిల్ పూజ పాటిల్ కృష్ణ దంపతుల పుత్రిక తేజస్వి వివాహం కార్తీక్‌తో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు చిన్ననాటి స్నేహితులైన మంద భవాని జగన్ దంపతులు హాజరై నూతన వధూవరులు తేజస్వి, కార్తీక్‌లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్ననాటి స్నేహితులందరూ ఒకచోట చేరి ఆత్మీయంగా ముచ్చటించుకున్నారు.

పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఆడపు శివం, వేణు, సూరి, చక్రం, రామకృష్ణ, బాలకృష్ణ, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సాయినగర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అర్హులైన నిరుపేదలకు కేటాయిస్తాం పద్మారావు గౌడ్

సికింద్రాబాద్ నవంబర్ 21 (నేటి తరం)



సికింద్రాబాద్: లాలాపేటలోని సాయినగర్ ప్రాంతంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అర్హులైన నిరుపేదలకు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్ తెలిపారు. శుక్రవారం మోండా మార్కెట్‌లోని తన నివాసంలో సాయినగర్ ప్రాంతానికి చెందిన నివాసితులు పద్మారావు గౌడ్‌ను కలిసి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో జరుగుతున్న జాప్యాన్ని వివరించారు. తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ.. స్థానికులు, వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో సుమారు రూ.9 కోట్ల వ్యయంతో నాలుగంతస్తుల్లో 104 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను గతంలో నిర్మించినట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి అర్హులైన స్థానికులకు ఇళ్ల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేయించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో బీఆర్ఎస్ యువ నాయకుడు టి. రామేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్ పోగొట్టుకున్న విద్యార్థి.. దొరికిన వారు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి





విజయనగరం నవంబర్ 21 (నేటి తరం)

గరివిడి మండలం దువ్వం గ్రామానికి చెందిన సర్వ మనోహర్, తండ్రి సత్యనారాయణ, అక్టోబర్ 19, 2026న దువ్వం నుంచి గరివిడి మధ్య బైక్‌పై ప్రయాణిస్తుండగా తన పదో తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్ పోగొట్టుకున్నారు. తోండ్రంగి జడ్పీ హైస్కూల్‌కు చెందిన ఆయన ఎస్ఎస్సీ ఒరిజినల్ సర్టిఫికెట్ (రోల్ నంబర్: 2502121204) పోగొట్టుకున్నట్లు తెలిపారు. ఈ సర్టిఫికెట్ ఎవరికైనా దొరికినట్లయితే 7995969550 ఫోన్ నంబర్‌కు సమాచారం అందించాలని, లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో అప్పగించి సహకరించాలని మనోహర్ విజ్ఞప్తి చేశారు.

ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ జీవిత బీమా పథకం

మండల జాయింట్ సెక్రెటరీ గండు వెంకటేష్



(నేటి తరం) పరిగి

పరిగి మండలం రాపోలు గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాపోలు గ్రామంలో గ్రామంలో ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ జీవిత బీమా పథకం గురించి గ్రామ ప్రజలకు వివరిస్తూ రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పరిగి మండల జాయింట్ సెక్రెటరీ గండు వెంకటేష్ గ్రామ ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాకేష్ వార్డ్ సభ్యులు మాసుల రఫీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

దోమలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం





(నేటి తరం) దోమ

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దోమలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ...ఈరోజు మీరు ఏవైతే టీచర్లుగా డీఈవోగా కలెక్టర్లుగా అధికారులుగా వ్యవహరించారో నిజ జీవితంలో కూడా అలాంటి స్థాయికి ఎదగాలని విద్యార్థులను కోరారు. మన గ్రామం తరపున పాఠశాలకు ఎలాంటి మౌలిక వసతులు కావాలన్నా ఎవరైనా బీద విద్యార్థులు ఉన్న మా దృష్టికి తీసుకువస్తే తగిన సహాయం అందజేస్తామని ఎల్లప్పుడూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని, మీరు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. మిమ్మల్ని చూస్తుంటే నా చిన్ననాటి బాల్యం గుర్తుకొస్తుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ... విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయడమే మా పాఠశాల లక్ష్య మని ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల ఉన్నతిని కాంక్షించి తమ శిష్యులు గొప్ప స్థానంలో ఉన్నారని చెప్పుకునే స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంకితరావు విద్యాశాఖ మంత్రిగా, కలెక్టర్ గా చక్రవర్తి, డిప్యూటీ కలెక్టర్ గా అక్షర,డీఈవోగా ప్రణీత్, ప్రధానోపాధ్యాయురాలుగా పి.నందిని వ్యవహరించారు. పదవ తరగతి క్లాస్ టీచర్లు వేణుగోపాల్ వెంకటయ్య ఇతర ఉపాధ్యాయుల సహకారంతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మాలి శివ కుమార్ రెడ్డి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

మైసా కోసం ఒసేయ్ రాములమ్మ పాట



సంగీత దర్శకుడు వందేమాతరం శ్రీనివాస్.. గీత రచయిత సుద్దాల అశోక్ తేజ కలయిక నుంచి వచ్చిన విజయవంతమైన గీతాల్లో 'ఒసేయ్ రాములమ్మ'లోని టైటిల్ పాటకు ఎంతో క్రేజ్ ఉంది. ఇప్పుడీ గీతాన్ని 'మైసా' కోసం సరికొత్తగా రీక్రియేట్ చేసింది ఆ చిత్ర బృందం. రష్మిక టైటిల్ పాత్రలో నటించిన ఈ పాన్ ఇండియా చిత్రాన్ని రవీంద్ర పుల్లె తెరకెక్కించిన సంగతి తెలిసిందే. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ సంస్థ నిర్మించింది. సముద్రఖని, రావు రమేశ్, ఈశ్వరీ రావు తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 27న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్రంలోని 'ఒసేయ్ రాములమ్మ' గీతాన్ని శుక్రవారం హైదరాబాద్‌లో విడుదల చేశారు.

ఈ సందర్భంగా నటి రష్మిక మాట్లాడుతూ.. "1997లో వచ్చిన 'ఒసేయ్ రాములమ్మ' అప్పట్లోనే ఎంతో ముందు చూపుతో తెరకెక్కించిన సినిమా. అదొక చరిత్ర సృష్టించింది. ఆ టైటిల్ గీతాన్ని రీక్రియేట్ చేస్తున్నామనగానే మనసులో కొంచెం భయం మొదలైంది. ఎందుకంటే ఇదొక ఐకానిక్ పాట. దీన్ని పునఃసృష్టించడం చాలా పెద్ద బాధ్యత. మేము మాతృకను పూర్తిగా మ్యాచ్ చేయలేము. కానీ, ఆ పాటకు న్యాయం చేసేలా మా ప్రయత్నం చేశాం. వందేమాతరం శ్రీనివాస్ దీన్ని పాడటం చాలా ఆనందంగా ఉంది. అప్పుడు ఒరిజినల్ పాటకి మీరెంత ప్రేమని పంచారో.. ఈరోజు మేము చేసిన ఈ రీక్రియేషన్‌కీ అంతే ప్రేమని అందిస్తారని, ఆదరిస్తారని ఆశిస్తున్నాం" అన్నారు. "ఈరోజు అందరికీ మా 'మైసా' గర్జన వినిపించింది. 27న థియేటర్లలో ఆ సింహం కనిపించబోతుంది" అన్నారు సుద్దాల అశోక్ తేజ్. ఈ కార్యక్రమం లో రవీంద్ర, వందేమాతరం శ్రీనివాస్, అజయ్, వీరసాయి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు బంగారు కానుక.. కావ్యా మారన్ స్పెషల్ సర్‌ప్రైజ్!



సన్‌రైజర్స్ హైదరాబాద్ సీఈఓ కావ్యా మారన్ ఇటీవలే వివాహబంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. తన పెళ్లి సందర్భంగా సన్ గ్రూప్ ఉద్యోగులకు ఆమె ఖరీదైన బహుమతులు ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. ఉద్యోగులకు బంగారు ఉంగరాన్ని కానుకగా అందించినట్లు సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఆ వీడియోల్లో ఉద్యోగులు ప్రత్యేక గిఫ్ట్ బాక్సులు అందుకున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఆ బాక్సుల్లో పెళ్లి వేడుకకు సంబంధించిన కార్డుతో పాటు చాక్లెట్లు, బంగారు ఉంగరం ఉన్నాయి. తమకు బంగారు నాణేలు ఇస్తారని భావించామని, కానీ ఉంగరాలు అందడంతో ఆశ్చర్యపోయామని ఓ ఉద్యోగి వీడియోలో పేర్కొన్నారు. అయితే ఎంతమంది ఉద్యోగులకు ఈ ఉంగరాలు అందించారు? వాటి బరువు, విలువ ఎంత? అనే వివరాలపై సన్ గ్రూప్ నుంచి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఇక, నవంబర్ 25న ఉద్యోగుల కోసం ప్రత్యేక లంచ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కార్డులో రాసి ఉంది. మరోవైపు నవంబర్ 21న చెన్నైలో కావ్య మారన్, అనిరుధ్ వివాహ రిసెప్షన్ జరగనుంది. ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు.

వైష్ణవ్ తేజ్ హీరోగా 'హనుమాన్ 2'.. 'సీక్వెల్'పై బిగ్ ట్విస్ట్..!



టాలీవుడ్‌లో సూపర్‌హిట్‌గా నిలిచిన 'హను-మాన్' సినిమా మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'హనుమాన్ 2'ను ప్రకటించిన నిర్మాణ సంస్థ ప్రేక్షకులకు సర్‌ప్రైజ్ ఇచ్చింది. సీక్వెల్ కోసం వైష్ణవ్ తేజ్‌ను ఎంపిక చేయడంతో ఒక్కసారిగా ఈ సినిమా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది.

2024లో ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తేజ సజ్జా హీరోగా వచ్చిన హను-మాన్ సినిమా రికార్డులు తిరగరాసింది. దీంతో దీని సీక్వెల్‌పై అందరిలో ఆసక్తి నెలకొంది. ఈ రెండో చిత్రంపై రకరకాల వార్తలు నెట్టింట చక్కర్లు కొట్టాయి. ప్రశాంత్ వర్మకు, హనుమాన్ నిర్మాణ సంస్థకు (ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్) మధ్య అభిప్రాయభేదాలు వచ్చాయని, అందుకే ఆయన మైత్రీ మూవీస్‌తో కలిసి 'జై హనుమాన్'ను ప్రకటించారని అప్పట్లో జోరుగా ప్రచారం జరిగింది. ఇప్పుడు హనుమాన్ నిర్మాణ సంస్థ తాజాగా 'హనుమాన్ 2' పేరుతో సీక్వెల్‌ను ప్రకటించడంతో ఆ ఊహాగానాలకు మరింత బలం చేకూరింది.'హనుమాన్ 2 – ది రైజ్ ఆఫ్ వానరాస్' పేరుతో ఈ సీక్వెల్‌ను తెరకెక్కించనున్నట్లు ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ వెల్లడించింది. ఇందులో వైష్ణవ్ తేజ్ హీరోగా నటిస్తుండగా.. వీఐ ఆనంద్ దర్శకత్వం వహించనున్నట్లు తెలిపింది. "ఒక కలగా మొదలైన ప్రయాణం.. మరింత గొప్ప విజన్‌తో కొనసాగుతోంది. హను-మాన్ వారసత్వాన్ని మా తదుపరి చిత్రంతో ముందుకు తీసుకెళ్తున్నందుకు గర్వంగా ఉంది. 'హనుమాన్2'ను పరిచయం చేస్తున్నాం. వైష్ణవ్ తేజ్, ఆనంద్‌తో కలిసి అద్భుతమైన చిత్రాన్ని గొప్పగా రూపొందిస్తున్నాం" అని నిర్మాణ సంస్థ పేర్కొంది.అయితే, ఇక్కడే ఓ ట్విస్ట్ ఉంది.. అసలు ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన 'హను-మాన్'కు సీక్వెల్ ఏది అనేదానిపై స్పష్టత లేదు. ఒకవైపు రిషబ్‌శెట్టి హీరోగా ప్రశాంత్ ప్రకటించిన 'జైహనుమాన్' , మరోవైపు ఆనంద్ దర్శకత్వంలో ఒరిజినల్ నిర్మాణ సంస్థ ప్రకటించిన 'హనుమాన్ 2'.. ఇలా రెండు సినిమాలు రానుండటంతో ప్రేక్షకుల్లో ఆసక్తితో పాటు గందరగోళం కూడా నెలకొంది.

మగబిడ్డకు జన్మనిచ్చిన సమంత



సినీ నటి సమంత శుభవార్త వినిపించారు. తాను పండంటి మగబిడ్డకు జన్మనిచ్చినట్టు తెలియజేశారు. ఈ నెల 19న బాబు పుట్టినట్టు తెలుపుతూ శుక్రవారం సామాజిక మాధ్యమాల్లో ఓ పోస్ట్‌ను పంచుకున్నారు. తన బిడ్డకు దేవ్ నిడిమోరు అని పేరు పెట్టినట్టు వెల్లడించారు. ఈ మేరకు తమ చిన్నారి చేతిని పట్టుకున్న క్యూట్ ఫొటోని నెట్టింట పంచుకున్నారు. "మా హృదయాలు ఎన్నడూ లేనంత ఆనందంతో నిండిపోయాయి" అంటూ ఆ ఫొటోకి ఓ వ్యాఖ్యని జోడించారు. దీంతో సామ్ దంపతులకు సినీ ప్రముఖులు, అభిమానుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. సమంత - రాజ్ నిడిమోరు గతేడాది డిసెంబరు 1న వివాహ బంధంతో ఒక్కటైన సంగతి తెలిసిందే. ఇక సామ్ ఇటీవలే 'మా ఇంటి బంగారం' సినిమాతో మంచి విజయాన్ని ఖాతాలో వేసుకున్నారు.



అంధురాలి పాత్రలో ప్రియాంక!

అందం, అభినయంతో వైవిధ్యమైన పాత్రల్లో నటిస్తూ దక్షిణాది సినీపరిశ్రమలో మంచి గుర్తింపు సంపాదించుకున్నారు అందాల తార ప్రియాంక అరుళ్ మోహన్. తనదైన నటనతో ఆకట్టుకుంటూ అగ్రతారల సరసన నటించే అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు. ప్రస్తుతం ఆమె.. ఎంఎస్ ఆనందన్ దర్శకత్వంలో రూపొందుతున్న 'ఏజీఎస్ 29' (వర్కింగ్ టైటిల్) అనే తమిళ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మిస్తుంది. జై, యోగిబాబు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. శుక్రవారం ప్రియాంక పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం నుంచి ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేసింది చిత్రబృందం.

ఈ నేపథ్యంలో ఆమెకు 'పుట్టిన రోజు శుభాకాంక్షల'ని తెలుపుతూ బ్రెయిలీలో రాసిన వ్యాఖ్యను జోడించారు. ఈ చిత్రంలో ప్రియాంక అంధురాలి పాత్రను పోషించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె.. కవిన్ సరసన ఓ చిత్రం, '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్', తెలుగులో రవితేజ హీరోగా తెరకెక్కుతున్న 'తులాభారం' లాంటి పలు చిత్రాలతో సెట్స్‌పై బిజీగా ఉన్నారు. ఈ ఏడాది 'మేడ్ ఇన్ కొరియా'లో కనిపించారామె.

'మాతృభూమి' ట్రైలర్‌పై విమర్శలు.. సల్మాన్ ఖాన్ స్ట్రాంగ్ కౌంటర్



బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ నటించిన తాజా చిత్రం 'మాతృభూమి'. దీని ట్రైలర్‌పై వస్తున్న విమర్శలకు నటుడు గట్టిగా సమాధానమిచ్చారు. సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొన్న సల్మాన్.. ఈ విమర్శలపై స్పందించారు. "నా సినిమా గురించి, నా గురించి చెడుగా మాట్లాడటం వల్ల వారికి (విమర్శకులకు) వ్యూస్, ఫాలోవర్లు వస్తాయంటే నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. నా కారణంగా వారు పేరు ప్రఖ్యాతులు, డబ్బులు సంపాదించుకుంటే నాకు సంతోషమే.. ! దేవుడు వారిని చల్లగా చూడాలి. ట్రైలర్ చాలా పెద్దదిగా ఉందని, అందులోనే సినిమా మొత్తం చూపించేశారని కొందరు అంటున్నారు. కానీ మేం సినిమా మొత్తాన్ని చూపించలేదు. ఆ విషయం మీరు డిసెంబర్ 4న పూర్తి చిత్రం చూసిన తర్వాత అర్థమవుతుంది. కవర్ పేజీని చూసి పుస్తకాన్ని అంచనా వేయకూడదు. కథలో అనూహ్యమైన మలుపులు ఉన్నాయి. ఐదు నిమిషాల ట్రైలర్‌లోనే మీకు ఇన్ని పాయింట్స్ కనిపిస్తే.. రెండున్నర గంటల సినిమాలో ఇంకెన్ని కనిపిస్తాయో ఊహించుకోండి" అని సల్మాన్ ఖాన్ చెప్పారు.

ఇక, సినిమా ఏఐ అంటూ వస్తోన్న విమర్శలపై నటుడు తనదైన శైలిలో స్పందించారు. "ఇందులో ఏఐ ఉపయోగించారని కొందరు విమర్శిస్తున్నారు కదా.. వాళ్లేమైనా ఏఐ నిపుణులా?వీఎఫ్ఎక్స్ స్పెషలిస్టులా? మీ కామెంట్స్ అన్నీ దృష్టికి వస్తూనే ఉన్నాయి. వాటిని నేను చూడకపోవచ్చు. కానీ నా టీమ్ మాత్రం కచ్చితంగా చూస్తుంది" అని సల్మాన్ హెచ్చరించారు. నిజమైన లొకేషన్లలో షూట్ చేసిన సన్నివేశాలను కూడా వీఎఫ్ఎక్స్ అంటూ ఆరోపించడం సరికాదని ఆయన పేర్కొన్నారు. సైనికులు, సినిమా కథపై దృష్టి పెట్టకుండా ఇతర విషయాలపై విమర్శలు చేస్తున్నవారికి చాలా కృతజ్ఞతలంటూ వ్యంగ్యంగా బదులిచ్చారు.

'ఇఫి' సంబరాలు మొదలు



ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే ఫిల్మ్‌మేకర్స్, సినీ తారలు, సినిమా అభిమానులతో గోవా సందడిగా మారింది. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫి) 57వ వేడుకలు శుక్రవారం గోవాలో మొదలయ్యాయి. తొమ్మిది రోజులు జరగనున్న ఈ చిత్రోత్సవాల్ని గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, నటుడు, ఎంపీ రవికిషన్, ప్రముఖ దర్శకుడు, ఫెస్టివల్ డైరెక్టర్ అశుతోష్ గోవారికర్, ఎంపీ సదానంద్ షెట్ తానవాడే, కేంద్ర సమాచార, ప్రసారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి చంచల్ కుమార్, తదితరులు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు.అనంతరం గోవా సీఎం ప్రమోద్ సావంత్ మాట్లాడుతూ "ప్రపంచవ్యాప్తంగా ఫిల్మ్‌మేకర్స్ ఎంతో ఆసక్తి కనబరిచే చిత్రోత్సవం 'ఇఫి'. ఈసారి వేడుకలు కూడా ఫిల్మ్‌మేకర్స్‌కు ఎంతో ఉపయోగపడతాయి. సినీ ప్రియుల్ని అలరిస్తాయి" అన్నారు. సినీతారలు సాయి పల్లవి, కార్తిక్ ఆర్యన్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వేదికపై పలు దేశాలకు చెందిన సంగీతకారులంతా కలిసి చేసిన 'మ్యూజిక్ వితవుట్ బోర్డర్స్' కార్యక్రమం విశేషంగా అలరించింది. వేడుకలో భారతీయ చిత్రాలతో పాటు 86 దేశాల నుంచి 150కి పైగా అంతర్జాతీయ చిత్రాలు ప్రదర్శించనున్నారు.

మేం బాగున్నప్పుడు నిరూపించాల్సిన అవసరం లేదు: రూమర్స్‌పై కీర్తి సురేశ్



తన భర్త ఆంటోనీ తటిల్‌కు సినిమా ప్రచారాలంటే ఇష్టం ఉండవని నటి కీర్తి సురేశ్ తెలిపారు. 'సత్యవాన్ సావిత్రి' సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తనపై వచ్చిన రూమర్స్‌పై స్పందించారు. "ఇండస్ట్రీలో నటులతో బంధం అంటూ నాపై వచ్చే వదంతులు నన్ను బాధించేవి. ఎందుకంటే నేను ఇప్పటివరకు ఒకే ఒక్క రిలేషన్‌లో ఉన్నా. అదీ ఆంటోనీతోనే..! 'దీనిపై నేను ఏదైనా స్పందించాలా' అని ఆంటోనీ నన్ను అడిగేవాడు, కానీ అంతకు మించి అతను ఎప్పుడూ నన్ను ఏమీ ప్రశ్నించలేదు. ఇక మా ఇద్దరికీ ఎలాంటి అభ్యంతరం లేనప్పుడు, నేను నిరూపించుకోవాల్సిన అవసరం లేదు. నేను వాటిని పట్టించుకోను" అని స్పష్టం చేశారు.

తన భర్త ఆంటోనీ చాలా మంచి వ్యక్తి అని కీర్తి తెలిపారు. తన కెరీర్‌కు ఎంతో మద్దతుగా నిలుస్తారని చెప్పారు. తాను నిరాశలో ఉన్నప్పుడు ఆంటోనీనే ధైర్యం చెబుతారని, ముందుకు వెళ్లేలా ప్రోత్సహిస్తారని వెల్లడించారు. అతడికి సినిమా రంగానికి సంబంధించిన హడావుడి, ప్రచారం ఇష్టం ఉండదని తెలిపారు. అందుకే ఆయనను ఇబ్బందికర పరిస్థితుల్లోకి నెట్టనని చెప్పారు. ఒక సినిమా ప్రీమియర్‌కు తాను వెళ్తున్నా.. ఆయన రారని, తనకు తోడుగా ఉండటం కంటే ఆయన సౌకర్యమే ముఖ్యమని పేర్కొన్నారు. ఇక, 15 ఏళ్ల ప్రేమలో ఉన్న కీర్తి, ఆంటోనీ 2024లో పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే.

RNI title code:TGTEL 26/A4521 Edited..Printed published and owned by BOMMA PRAVALLIKA and printed at RK PRINTERS HNo .1-7-210/2 Kamla Nagar khapra ECL opposite bus stop HYD 62 Medchal malkhajgiri Telangana and publisher at North Kamla towers flat No 402 North Kamla Nagar near registration office Kapra ECIL Hyderabad Medchal malkajgiri 500062 Telangana editor BOMMA AMARENDER Call 8074671575, email pravallika netha22101988@gmail.com